




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక — ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 1 సంచిక : 278 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఒంగోలు గురువారం 11 జూన్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :278 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : ONGOLE THU 11 JUNE 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


## స్టీల్ ప్లాంట్ ప్రమాదంలో మృతుల కుటుంబాలకు
# కోటి పరిహారం ఇవ్వాలి

- ఆ కుటుంబంలో పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వాలి
- శ్రీ వైయస్ జగన్ డిమాండ్
- లేని పక్షంలో మా ప్రభుత్వం ఏర్పడగానే మేము ఆ పని చేస్తాం
- నెల రోజుల్లోగా కోటి చొప్పున పరిహారం ఇస్తాం
- విశాఖ స్టీల్ ప్లాంట్ కాపాడేందుకు అన్ని విధాలా కృషి చేశాం
- అందుకే ఆ 5 ఏళ్లలో ప్లాంట్ ప్రైవేటీకరణ ఆగిపోయింది
- రెండుసార్లు ప్రధానికి లేఖ రాశాం. ప్రత్యక్షంగా విజ్ఞప్తి చేశాం



**పెన్ పవర్ డెస్క్:** విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాదంలో మృతుల కుటుంబాలకు కోటి రూపాయల చొప్పున పరిహారం ఇవ్వాలని, ఆ కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు కూడా ఇవ్వాలని మాజీ ముఖ్యమంత్రి, వైయస్ఆర్సీపీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్మోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఒకవేళ చంద్రబాబు కూటమి ప్రభుత్వం ఆ పని చేయకపోతే, కొంచెం ఓపిక పట్టాలని, దేవుడి దయ వల్ల తమ ప్రభుత్వం ఏర్పడగానే, నెల రోజుల్లో కోటి రూపాయల చొప్పున పరిహారం ఇస్తామని ఆయన వెల్లడించారు. సంస్థలో గతంలో జరిగిన ప్రమాదాల్లో బాధితులకు కనుక, తగిన సహాయం అంది ఉండకపోతే, వారిని కూడా ఆదుకుంటామని ఆయన చెప్పారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న కార్మికులను మాజీ ముఖ్యమంత్రి, వైయస్ఆర్సీపీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పరామర్శించారు. తాడేపల్లి నుంచి నేరుగా విశాఖ చేరుకున్న శ్రీ వైయస్ జగన్ తొలుత సెవెన్‌హిల్స్ ఆస్పత్రికి వెళ్లి, అక్కడ చికిత్స పొందుతున్న క్షతగాత్రులను

- మిగతా 2లో



## కుట్రలు తప్ప జగన్‌కు
# అభివృద్ధి పట్టదు

- అన్ని వ్యవస్థలను జగన్ నాశనం చేశారన్న కొల్లు రవీంద్ర
- రెండేళ్ల కాలంలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని వెల్లడి
- ప్రజాదరణను చూసి ఓర్వలేక ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్నారని విమర్శ

- మిగతా 2లో




## సరైన సమయంలో సరైన
# నాయకుడు మోదీ
## చంద్రబాబు ప్రశంసలు

- న్యూఢిల్లీలో జరిగిన ఎన్డీయే భాగస్వామ్య పక్షాల సమావేశంలో పాల్గొన్న చంద్రబాబు
- సరైన సమయంలో, సరైన స్థానంలో దేశానికి మోదీ సరైన నాయకుడని వ్యాఖ్య
- అధికారం కోసం కాకుండా, దేశ ప్రయోజనాల కోసమే ఎన్డీయే ఏర్పడిందని స్పష్టం
- ప్రపంచ సవాళ్ల మధ్య కూడా దేశ ఆర్థిక వ్యవస్థకు మోదీ స్థిరత్వం తెచ్చారని ప్రశంస
- మోదీ నాయకత్వంలోనే 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యం సాధ్యమని ధీమా

- మిగతా 2లో



## జగన్‌కు స్టీల్ ప్లాంట్ అనే పదం పలికే అర్హత కూడా లేదు

- జగన్ విశాఖ పర్యటన నేపథ్యంలో అనిత విమర్శలు
- స్టీల్ ప్లాంట్ భూములను రాజధాని అవసరాలకు వాడుకోవాలని జగన్ భావించారని విమర్శ
- కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని వ్యాఖ్య

- మిగతా 2లో

## మోదీ మైలురాయి.. ఆలయంలో కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ ప్రత్యేక పూజలు



- భారత్‌లో అత్యధిక కాలం పనిచేసిన ఎన్నికైన ప్రధానిగా మోదీ రికార్డు
- జవహర్‌లాల్ నెహ్రూ పేరిట ఉన్న రికార్డును అధిగమించిన ప్రధాని
- ఈ సందర్భంగా ఆలయంలో కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ ప్రత్యేక పూజలు
- ప్రపంచ సవాళ్ల మధ్య దేశానికి స్థిరమైన నాయకత్వం లభించిందని వ్యాఖ్య

- మిగతా 2లో

# దేశాన్ని కాంగ్రెస్ అగాధంలోకి నెట్టింది

- సుదీర్ఘకాలం ప్రధానిగా మోదీ రికార్డు
- ఈ సందర్భంగా ఎన్డీయే సమావేశంలో కీలక ప్రసంగం
- 'హిందూ గ్రోత్ రేట్ కాదు.. కాంగ్రెస్ గ్రోత్ రేట్' అని విమర్శ
- 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తెచ్చామని వెల్లడి
- వికసిత భారత్ ఇప్పుడు 140 కోట్ల కల అని ధీమా
- 2014లో ఆశ.. ఇప్పుడు ఆత్మవిశ్వాసమన్న మోదీ



పెన్ పవర్ డెస్క్:భారత చరిత్రలో అత్యధిక కాలం ప్రధానిగా కొనసాగిన నేతగా జవహర్‌లాల్ నెహ్రూ రికార్డును అధిగమించిన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఎన్‌డీయే కూటమి సమావేశంలో కీలక ప్రసంగం చేశారు. ఈ ఘనత తన వ్యక్తిగత విజయమేమీ కాదని, ఎన్‌డీయే కుటుంబం సాధించిన ఉమ్మడి విజయమని పేర్కొన్నారు. అదే సమయంలో కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు గుప్పిస్తూ, 2014 తర్వాత దేశంలో చోటుచేసుకున్న మార్పులను ప్రస్తావించారు. ఆయన ప్రసంగంలోని కీలక అంశాలు.. నెహ్రూ రికార్డును అధిగమించడం తన జీవితంలో ప్రత్యేక ఘట్టమని మోదీ అన్నారు. ఇంతకాలం ఎన్నికైన ప్రధానిగా ప్రజలకు సేవ చేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు.

- మిగతా 2లో

## దిగ్గజ దర్శకుడికి అధికారిక వీడ్కోలు.. తమిళనాడు ప్రభుత్వ కీలక నిర్ణయం

- ప్రభుత్వ లాంఛనాలతో దిగ్గజ దర్శకుడు భారతీరాజా అంత్యక్రియలు
- ప్రకటించిన తమిళనాడు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్
- నిర్మాతల సంఘం విజ్ఞప్తికి ప్రభుత్వం సానుకూల స్పందన
- తమిళ సినిమాకు ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా ఈ గౌరవం
- భారతీయ సినిమాలో విప్లవాత్మక మార్పులు తెచ్చారని కొనియాడిన టీఎఫ్‌పీపీఏ




పెన్ పవర్ డెస్క్:దిగ్గజ చలనచిత్ర దర్శకుడు భారతీరాజా అంత్యక్రియలను ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నట్లు తమిళనాడు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ ప్రకటించారు. తమిళ చిత్ర పరిశ్రమకు ఆయన అందించిన అసమాన సేవలకు, ఆయన స్థాయికి గుర్తింపుగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు

- మిగతా 2లో

## ఒమన్ తీరంలో ట్యాంకర్‌పై క్షిపణి దాడి....
# ముగ్గురు సిబ్బంది గల్లంతు

- ఒమన్ తీరంలో కెమికల్ ట్యాంకర్‌పై క్షిపణి దాడి
- ఘటనలో ముగ్గురు సిబ్బంది గల్లంతు
- నౌకలో ఉన్న 28 మందిలో 24 మంది భారతీయులు
- పరిస్థితిని పర్యవేక్షిస్తున్న భారత విదేశాంగ శాఖ



పెన్ పవర్ డెస్క్:గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో మరో సారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఒమన్‌లోని సోహార్ ఓడరేవుకు ఈశాన్యంగా 20 నాటికల్ మైళ్ల దూరంలో, పలావు పతాకంతో ప్రయాణిస్తున్న ఒక కెమికల్ ట్యాంకర్‌పై బుధవారం అనుమానిత క్షిపణి దాడి జరిగింది. ఈ ఘటనలో ముగ్గురు సిబ్బంది గల్లంతయ్యారు.'సెట్టెబెల్లో' అనే ఈ నౌకపై దాడి జరిగిన వెంటనే, దాని ఇంజిన్ గదిలో మంటలు చెలరేగినట్లు

- మిగతా 2లో

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న జూపల్లి.. మినీ స్టేడియం కోసం సొంత భూమి విరాళం!

- గతంలో వీపనగండ్ల వెళ్లినప్పుడు మినీ స్టేడియం కావాలని జూపల్లిని అడిగిన స్థానిక యువత
- తన సొంత భూమి ఇస్తానని నాడు మాట ఇచ్చిన జూపల్లి
- రూ. 1.50 కోట్లకు పైగా విలువున్న భూమిని విరాళంగా ఇచ్చిన మంత్రి



పెన్ పవర్ డెస్క్: రాజకీయాల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే నేతలు చాలా అరుదుగా ఉంటారు. అలాంటి వారిలో తాను ఒకడినని నిరూపించుకున్నారు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు. యువత, క్రీడాకారుల భవిష్యత్తు కోసం ఆయన ఒక అద్భుతమైన నిర్ణయం తీసుకున్నారు. మినీ స్టేడియం నిర్మాణం కోసం తన సొంత భూమిని కేటాయిస్తూ బుధవారం అధికారికంగా డిజిటల్ సంతకాలు చేశారు.గతంలో వీపనగండ్ల మండల పర్యటనకు వెళ్లిన సమయంలో.. అక్కడ స్థానిక యువత, క్రీడాకారులు

- మిగతా 2లో

## భారీ మూల్యం తప్పదన్న డొనాల్డ్:
# ఇరాన్‌కు ట్రంప్ తీవ్ర హెచ్చరిక

- ఇరాన్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర వ్యాఖ్యలు
- 'మిడిల్ ఈస్ట్ రౌడీ చనిపోయాడు' అంటూ ట్రూత్ సోషల్‌లో పోస్ట్
- చర్చల విషయంలో జాప్యం చేస్తే భారీ మూల్యం తప్పదని హెచ్చరిక
- అమెరికా హెలికాప్టర్ కూల్చివేతతో పెరిగిన ఉద్రిక్తతలు



పెన్ పవర్ డెస్క్:అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరోసారి పరాకాష్టకు చేరాయి. చర్చల ప్రక్రియలో ఇరాన్ జాప్యం వహిస్తే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా హెచ్చరించారు. "మిడిల్ ఈస్ట్ రౌడీ చనిపోయాడు" అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సంచలనం సృష్టిస్తున్నాయి. ఇరాన్‌లోని మౌలిక సదుపాయాలపై మరిన్ని దాడులు చేసే అవకాశం ఉందని సంకేతాలను ఆయన ఇచ్చారు. బుధవారం 'ట్రూత్ సోషల్' వేదికగా స్పందించిన ట్రంప్,

- మిగతా 2లో




### ఒమన్ తీరంలో ట్యాంకర్‌పై క్షిపణి దాడి....

# ముగ్గురు సిబ్బంది గల్లంతు

- మొదటి పేజి తరువాయి

యూకే మారిటైమ్ ట్రేడ్ ఆపరేషన్స్ సంస్థ ధ్రువీకరించింది. సమాచారం అందిన వెంటనే ఒమన్ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. నౌకలో మొత్తం 28 మంది సిబ్బంది ఉండగా, వీరిలో 24 మంది భారతీయులు ఉన్నారు. ఈ ఘటనపై భారత విదేశాంగ శాఖ స్పందించింది. తాజా పరిస్థితులను నిశితంగా గమనిస్తున్నామని, ఒమన్‌లోని భారత రాయబార కార్యాలయం ద్వారా సహాయక చర్యలను సమన్వయం చేస్తున్నామని వెల్లడించింది. గల్లంతైన సిబ్బంది కోసం గాలింపు చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఇరాన్‌కు మద్దతిస్తున్న నౌకలను లక్ష్యంగా చేసుకుని అమెరికా చేపడుతున్న సైనిక చర్యల నేపథ్యంలోనే ఈ దాడులు జరుగుతున్నాయని అంతర్జాతీయ భద్రతా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. జూన్ 8న కూడా ఇదే తరహాలో "మారివెక్స్" అనే ట్యాంకర్‌పై దాడి జరగ్గా, అందులోని 24 మంది భారతీయ సిబ్బందిని ఒమన్ అధికారులు సురక్షితంగా రక్షించిన విషయం విదితమే. తాజా ఘటన నేపథ్యంలో హార్ముజ్ జలసంధిలో ప్రయాణిస్తున్న భారత నావికుల భద్రతపై తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

## దేశాన్ని కాంగ్రెస్ అగాధంలోకి నెట్టింది

- మొదటి పేజి తరువాయి

ఈ విజయాన్ని తన వ్యక్తిగత విజయంగా చూడడం లేదన్నారు. ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు, కార్యకర్తలు, కోట్లాది ప్రజల సహకారంతోనే ఈ ప్రయాణం సాధ్యమైందని పేర్కొన్నారు. దేశ ప్రజల రాజకీయ పరిణతి వల్లే స్థిర ప్రభుత్వాలు ఏర్పడుతున్నాయని చెప్పారు. 2014కు ముందు దేశం అస్థిరత, అనిశ్చితి కారణంగా నష్టపోయిందని వ్యాఖ్యానించారు.

కాంగ్రెస్ దేశాన్ని అవినీతి, విధానపరమైన వైఫల్యాలు, నిరాశలోకి నెట్టిందని ఆరోపించారు. అభివృద్ధి నెమ్మదిగా సాగడాన్ని 'హిందూ గ్రోత్ రేట్'గా పిలవడం తప్పని, దాన్ని 'కాంగ్రెస్ గ్రోత్ రేట్'గా పిలవాలని అన్నారు.

గత 12 ఏళ్లలో 25 కోట్ల మందికిపైగా పేదరికం నుంచి బయటపడ్డారని చెప్పారు. ఇది ప్రభుత్వ విధానాలు సరైన దిశలో ఉన్నాయనే విషయాన్ని నిరూపిస్తోందన్నారు. వికసిత భారత్ లక్ష్యం ఇప్పుడు కేవలం ప్రభుత్వ లక్ష్యం కాదన్నారు. దేశ ప్రజలందరి కలగా, సంకల్పంగా అది మారిందని పేర్కొన్నారు.

మౌలిక వసతుల అభివృద్ధిలో భారీ పురోగతి సాధించినట్లు వివరించారు. 2014లో 74 విమానాశ్రయాలు ఉండగా ఆ సంఖ్య ఇప్పుడు 160కి చేరిందని చెప్పారు.

ఎక్స్‌ప్రెస్‌వేలు, మెట్రో సేవలు, రక్షణ ఎగుమతులు, డిజిటల్ లావాదేవీల్లో దేశం గణనీయ పురోగతి సాధించిందని మోదీ పేర్కొన్నారు.

మొబైల్ ఫోన్ తయారీ, సౌర విద్యుత్ ఉత్పత్తి, సెమీకండక్టర్ రంగాల్లో భారత్ ప్రపంచ స్థాయిలో ముందుకు వెళ్తోందని తెలిపారు.

యువత, మహిళలు, రైతులు, మధ్యతరగతి ప్రజల ఆశయాలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. అభివృద్ధి పరుగులో ఎవరూ వెనుకబడొద్దనే ఉద్దేశంతో పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని వివరించారు.

# భారీ మూల్యం తప్పదన్న డొనాల్డ్: ఇరాన్‌కు ట్రంప్ తీవ్ర హెచ్చరిక

- మొదటి పేజి తరువాయి

"ఇరాన్ సైన్యం ప్రస్తుతం తీవ్ర అస్తవ్యస్త స్థితిలో ఉంది. వారి నౌకాదళం, వాయుసేనలు దాదాపుగా ఉనికి కోల్పోయాయి. చర్చలకు రావడంలో వారు ఇప్పటికే చాలా ఆలస్యం చేశారు, ఇప్పుడు దానికి తగిన ప్రతిఫలం అనుభవించక తప్పదు" అని పేర్కొన్నారు.

అమెరికాకు చెందిన ఏహెచ్-64 అపాచీ హెలికాప్టర్‌ను కూల్చివేసిన ఘటన తర్వాత ఈ ఘర్షణ వాతావరణం నెలకొంది. దీనికి ప్రతిచర్యగా, మంగళవారం హార్ముజ్ జలసంధి సమీపంలోని ఇరాన్ వాయు రక్షణ వ్యవస్థలు, రాడార్ కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని అమెరికా దళాలు దాడులు నిర్వహించాయి. ఇది కేవలం ఆత్మరక్షణ కోసం చేపట్టిన చర్యేనని యూఎస్ సెంట్రల్ కమాండ్ స్పష్టం చేసింది. హెలికాప్టర్‌లోని ఇద్దరు సిబ్బందిని సురక్షితంగా రక్షించినట్లు వెల్లడించింది.అయితే, తమ డ్రోన్‌ను అమెరికా హెలికాప్టర్ ఢీకొట్టడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని ఇరాన్ వాదిస్తోంది. ఇందుకు ప్రతీకారంగా బహ్రెయిన్, జోర్డాన్, కువైట్‌లలోని అమెరికా సైనిక స్థావరాలపై క్షిపణి దాడులు చేసినట్లు ఇరాన్ ప్రకటించింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఇరాన్ అణు, సైనిక కేంద్రాలపై అమెరికా-ఇజ్రాయెల్ దళాలు దాడులు చేసినప్పటి నుంచి ఈ వివాదం కొనసాగుతోంది. తాజా పరిణామాల ప్రభావంతో అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు పెరగగా, స్టాక్ మార్కెట్లు భారీ నష్టాలను చవిచూశాయి.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న జూపల్లి.. మినీ స్టేడియం కోసం సొంత భూమి విరాళం!

- మొదటి పేజి తరువాయి

తమకు ఒక మినీ స్టేడియం కావాలని మంత్రి జూపల్లిని అభ్యర్థించారు. వారి కోరికపై సానుకూలంగా స్పందించిన మంత్రి, స్టేడియం నిర్మాణం కోసం తన సొంత భూమిని ఇస్తానని నాడు మాట ఇచ్చారు. ఇప్పుడు ఆ హామీని నెరవేరుస్తూ.. వీపనగండ్ల మండల కేంద్రంలోని సర్వే నెం. 532/ఆ లో తన పేరిట ఉన్న 4 ఎకరాల భూమిని క్రీడాకారుల అభివృద్ధి కోసం అందజేశారు.

నాగర్‌కర్నూల్ జిల్లా కోడేర్ మండల తహశీల్దార్ కార్యాలయంలో ఈ భూ బదిలీ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా పూర్తయింది. వీపనగండ్ల మండల తహశీల్దార్ లాగిన్ ద్వారా నిర్వహించిన ఈ ఆన్‌లైన్ ప్రక్రియలో మంత్రి జూపల్లి కృష్ణారావు స్వయంగా డిజిటల్ సంతకం చేసి భూమిని ప్రభుత్వానికి బదిలీ చేశారు. మంత్రి కేటాయించిన ఈ నాలుగు ఎకరాల భూమి ప్రస్తుత మార్కెట్ విలువ సుమారు రూ. 1.50 కోట్లకు పైగానే ఉంటుందని స్థానికులు చెబుతున్నారు. ఈ చారిత్రాత్మక భూ బదిలీ ప్రక్రియకు సాక్షులుగా కాంగ్రెస్ నాయకుడు మునిగొండ గోపి, జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ డిజిటల్ సంతకాలు చేశారు. మంత్రి తీసుకున్న ఈ ఉదార నిర్ణయంపై వీపనగండ్ల మండల ప్రజలు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత యువత, క్రీడాకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ మినీ స్టేడియం అందుబాటులోకి వస్తే.. గ్రామీణ ప్రాంతాల్లోని అద్భుతమైన ప్రతిభ గల యువకులు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదిగేందుకు ఒక గొప్ప వేదిక లభిస్తుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# స్టీల్ ప్లాంట్ ప్రమాదంలో మృతుల కుటుంబాలకు కోటి పరిహారం ఇవ్వాలి

- మొదటి పేజి తరువాయి

పరామర్శించారు. అనంతరం కిమ్స్ ఆస్పత్రికి చేరుకున్న ఆయన, అక్కడ కూడా స్టీల్ ప్లాంట్ ప్రమాద బాధితులను, క్షతగాత్రులను పరామర్శించారు. వారి కుటుంబాలను ఓదార్చారు.

బాధితుల పరామర్శ తర్వాత సెవెన్‌హిల్స్ ఆస్పత్రి వద్ద శ్రీ వైయస్ జగన్ మీడియాతో మాట్లాడారు.

ఈ సందర్భంగా శ్రీ వైయస్ జగన్ ఇంకా ఏమన్నారంటే..

**ఒక్కసారి బేరీజు వేసి చూడండి:**

విశాఖ స్టీల్ ప్లాంట్‌లో స్టీల్ మెల్టింగ్ వర్క్‌షాప్‌లో జరిగిన ప్రమాదంలో ఇప్పటికే 9 మంది చనిపోయారు. ఇంకా వేర్వేరు ఆస్పత్రుల్లో మరో 5గురు చికిత్స పొందుతున్నారు. వారిలో ఒకరి పరిస్థితి చాలా విషమంగా ఉంది. దాదాపు 95 శాతం బర్న్స్.

నేను ఇవాళ కొన్ని ప్రశ్నలు సూటిగా అడుగుతున్నాను. మానవత్వం ఏ మాత్రం ఉన్నా, రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం మీద ఒత్తిడి తెచ్చి, మంచి చేయండి. అలాగే అందరూ ఆలోచించాలి. స్టీల్ ప్లాంట్‌లో కార్మికులు ఎలా బ్రతుకుతున్నారు? వారి పరిస్థితి ఎలా ఉంది? అనేది ఆలోచించాల్సిన అవసరం ఉంది. 2024 వరకు వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వంలో కార్మికులు ఎలా ఉన్నారు? ఇప్పుడు వారి పరిస్థితి, టీడీపీ కూటమి ప్రభుత్వంలో ఎలా ఉంది? అన్నది అందరూ బేరీజు వేసుకోవాలి.

**సంస్థను కాపాడుకునేందుకు ఇవన్నీ చేశాం:**

అప్పట్లో ఇదే ప్లాంట్ ప్రైవేటీకరణ ప్రస్తావన వస్తే, అప్పుడు మా ప్రభుత్వం గట్టిగా ఆపింది. ఆ మేరకు 2021 ఫిబ్రవరి 6న ప్రధానిగారికి ఒక లేఖ రాశాం. ఏ రకంగా ఈ ప్లాంట్‌ను ఎలా నిలబెట్టాలో అందులో చాలా వివరంగా ప్రస్తావించాం. ఆ తర్వాత నెల రోజుల తర్వాత, 2021 మార్చి 9న మరో లేఖ రాశాం. ఇంకా ఆ తర్వాత, 2021, మే నెలలో అసెంబ్లీలో తీర్మానం కూడా చేశాం. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేటీకరించవద్దని, దాన్ని ఎలా నడపవచ్చో కూడా చాలా స్పష్టంగా చెప్పాం. ఆ మేరకు అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి, అన్ని వివరాలతో కేంద్రానికి కూడా పంపాం. స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకోవడానికి ఆ విధంగా అన్ని విధాలుగా కృషి చేశాం. అలా సంస్థను, ఉద్యోగులను కాపాడగలిగాం.

అంతే కాకుండా 2022, నవంబరు 12న ప్రధానిగారు విశాఖ వచ్చినప్పుడు జరిగిన సభలో, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని ఆ సభలోనే ప్రధాని గారిని కోరాం. మా పార్టీ అంత గట్టిగా నిలబడింది కాబట్టి, ఉద్యోగులకు తోడుగా నిలబడింది కాబట్టి, సంస్థ ప్రైవేటీకరణ జరగలేదు.

**10 వేలకు పైగా ఉద్యోగులు తగ్గారు:**

ఆరోజు మా ప్రభుత్వ హయాంలో విశాఖ స్టీల్ ప్లాంట్‌లో రెగ్యులర్, కాంట్రాక్ట్ ఉద్యోగులంతా కలిసి 28 వేల మంది పని చేయగా, ఈ రెండేళ్లలో 10,500 మందికి పైగా ఉద్యోగులు తగ్గారు. 6,500 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను నిర్దాక్షిణ్యంగా తొలగించారు. వీఆర్ఎస్ ప్రకటించి బలవంతంగా 1800 మందిని తప్పించగా, మరో 2,500 మంది పదవీ విరమణ చేశారు. దీంతో ఈరోజు సంస్థలో కేవలం 16 వేల మంది ఉద్యోగులు మాత్రమే ఉన్నారు.

**స్టీల్ ప్లాంట్ ఉద్యోగులపై కక్ష సాధింపు:**

విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ఇప్పుడు ఉన్న ఉద్యోగుల పరిస్థితి దారుణం. వారికి నాలుగున్నర నెలల జీతాలు పెండింగ్. ఎప్పుడూ చూడని విధంగా, దేశంలో ఎక్కడా జరగని విధంగా, తొలిసారిగా ఉద్యోగస్తుల జీతాలు.. ప్రొడక్షన్‌తో లింక్ పెట్టారు. అంటే ఉత్పత్తి ఆ స్థాయిలో ఉంటేనే జీతాలు. లేకపోతే లేదు అన్న నిబంధన విధించారు. దేశంలో ఎక్కడా, ఏ సంస్థలో ఇలాంటి విధానం లేదు.

ఇంకా ఉద్యోగుల క్వార్టర్లకు గత వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వంలో విద్యుత్ వినియోగంలో యూనిట్‌కు కేవలం 50 పైసలు మాత్రమే వసూలు చేయగా, ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత కరెంటు బిల్లు యూనిట్‌కు ఏకంగా రూ. 8.50కి పెంచారు. ఆ విధంగా వారిపై ఒత్తిడి తెచ్చి, క్వార్టర్లు ఖాళీ చేయించే కుట్ర చేశారు.

ఉద్యోగులకు ఇప్పటి వరకు ఈ రెండేళ్లలో నో బోనస్. నో మెడికల్ ఫెసిలిటీస్. నో హెచ్చార్ఏ. నో ఎల్‌టీసీ. నో ఎల్ఎల్‌టీసీ. నో లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్. నో ఇన్సెంటివ్స్. ఈ మాదిరిగా ఉద్యోగులు దారుణ పరిస్థితిలో పని చేస్తున్నారు.

**ఆ ప్యాకేజీని వేటి కోసం వాడారంటే..:**

ఇక్కడ ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కేంద్రం నుంచి రూ. 11,440 కోట్ల ప్యాకేజీ సాధించామని చంద్రబాబుగారు, ఆయన కుమారుడు, మంత్రులు గొప్పగా చెప్పుకున్నారు. నిజానికి ఆ ప్యాకేజీ ఇక్కడ నిర్వహణ కోసమో, భద్రత మెరుగుపర్చడం కోసమో, సామర్థ్యం పెంచడం కోసమో కాకుండా, కేవలం ఉద్యోగులకు వీఆర్ఎస్ అమలు, జీఎస్టీ బకాయిల చెల్లింపు, ఇంకా బ్యాంక్ రుణాలు కొంత తీర్చడం కోసం వాడారు.

**తప్పిదం లేకపోయినా కార్మికులు బలయ్యారు.**

ఆ కుటుంబాలు బాధ పడుతున్నాయి:

విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ఇప్పుడు జరిగిన ప్రమాదం అత్యంత బాధాకరం. ఈ ఘటనలో ఉద్యోగులు, కార్మికుల తప్పిదం ఏ మాత్రం లేదు.లిక్విడ్ మెటల్ పొంగి, బ్లాస్ట్ అయింది. అలా ఎందుకు జరిగిందంటే.. మిక్స్ సరిగ్గా చేయకపోవడం, రా మెటీరియల్ సరిగ్గా కలపకపోవడం, రా మెటీరియల్‌లో నాణ్యత లోపించడం కారణం. అందుకే ఈ ప్రమాదంలో ఎక్కడా ఉద్యోగుల తప్పిదం లేదు.

ఇక్కడ మానవత్వం చూపాల్సిన చోట.. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం స్పందిస్తున్న తీరు అమానవీయం. ఒక్కసారి ఆలోచన చేయండి.

ఒక కేస్ స్టడీ: నా పక్కనే.. భాగ్యశ్రీ అనే బాధితురాలు ఉంది. ఆమె తండ్రి పేరు పెంటయ్య. 14 నెలల క్రితం ఇక్కడే, ఇదే సంస్థలోనే ఈ మాదిరిగానే ప్రమాదం జరిగి, పెంటయ్య చనిపోయాడు. ఆయన పర్మినెంట్ ఉద్యోగి. మాస్టర్ టెక్నీషియన్. 2025, ఏప్రిల్ 1న ప్రమాదంలో చనిపోయాడు. ఆయన కూతురు భాగ్యశ్రీ. ఆయనకు ఇంకా ఇద్దరు కొడుకులు. నవీన్, ప్రసాద్. వారి తండ్రి చనిపోయినప్పుడు పిల్లలు ఇద్దరికి నెలలోనే ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు. ఆ ఉద్యోగాలు ఇవ్వలేదు సరికదా, చివరకు పరిహారం కూడా చెల్లించలేదు. ఇది దారుణం.

**విచిత్రంగా నారా లోకేష్ మాటలు:**

అవి వారి హక్కు. 'బోడి' మీరిచ్చేదేమిటి?:

ప్రమాద బాధితులకు పరిహారం విషయంలో మంత్రి నారా లోకేష్ చాలా విచిత్రంగా మాట్లాడాడు. ప్రమాదంలో చనిపోయిన ఉద్యోగుల కుటుంబాలకు మొత్తం రూ. 1.72 కోట్లు వస్తాయని చెబుతున్నావు. అది రెగ్యులర్‌గా వచ్చేది. 'బోడి' మీరిచ్చేది ఏమిటి? మరి ప్రభుత్వం నుంచి ఏం ఇస్తున్నట్లు? ఆ రూ. 1.72 కోట్లు అది వారి హక్కు.

ఇంకా ఉద్యోగులకు రావాల్సిన గ్రూప్ ఇన్సూరెన్స్, ప్రావిడెంట్ ఫండ్, గ్రాట్యుటీ, రిస్క్ ఇన్సూరెన్స్.. అన్నీ కలిపి రూ. 1.45 కోట్లు వస్తాయి. మరోవైపు సంస్థ తన వంతుగా రూ. 25 లక్షలు ఇస్తుంది. ఇంకా ప్రధాని సహాయనిధి నుంచి రూ. 2 లక్షల చొప్పున వస్తుంది.

మరి 'బోడి' రాష్ట్ర ప్రభుత్వం ఏమిస్తోంది. మీకు మీరుగా ఒక్క రూపాయి కూడా ఇవ్వడం లేదు. వాళ్లకు హక్కుగా వచ్చేది వస్తోంది తప్ప, రాష్ట్ర ప్రభుత్వంగా మీరు ఇస్తున్నది ఏమీ లేదు.

# కుట్రలు తప్ప జగన్‌కు అభివృద్ధి పట్టదు

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు జవాబుదారీగా ఉంటూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వేగంగా అమలు చేస్తోందని రాష్ట్ర మైనింగ్, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. చిత్తూరు జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కాణిపాక శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని ఆయన కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. స్వామి వారి దర్శనం అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన.. గత వైసీపీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జగన్ విచ్చలవిడిగా వ్యవహరిస్తూ రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను పూర్తిగా నాశనం చేశారని ఆరోపించారు.

రాష్ట్రంలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రధాన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని కొల్లు రవీంద్ర తెలిపారు. "గడిచిన రెండేళ్ల కాలంలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అత్యద్భుతంగా అభివృద్ధి చేశాం. కుట్రలు, కుతంత్రాలు చేయడం తప్ప జగన్‌కు రాష్ట్ర అభివృద్ధి అస్సలు పట్టదు. కూటమి ప్రభుత్వానికి వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేందుకు వైసీపీ నేతలు కుట్రలు పన్నుతున్నారు" అని మండిపడ్డారు.

తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్ల కాలంలో సాధించిన ప్రగతిని, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లి ప్రజలందరికీ వివరించబోతున్నామని మంత్రి ఈ సందర్భంగా వెల్లడించారు.

## జగన్‌కు స్టీల్ ప్లాంట్ అనే పదం పలికే అర్హత కూడా లేదు

వైసీపీ అధినేత జగన్ విశాఖపట్నం పర్యటన నేపథ్యంలో.. ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత ఆయనపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ అంశంపై గత ఐదేళ్లలో జగన్ వ్యవహరించిన తీరును తప్పుబడుతూ ఘాటైన ఆరోపణలు చేశారు. అసలు జగన్‌మోహన్ రెడ్డికి "విశాఖ స్టీల్ ప్లాంట్" అనే పదం పలికే అర్హత కూడా లేదని హోంమంత్రి స్పష్టం చేశారు.

వైకాపా ప్రభుత్వ హయాంలో విశాఖ స్టీల్ ప్లాంట్ భూములను రాజధాని అవసరాల కోసం వినియోగించుకోవాలని జగన్ భావించారని, ఈ విషయాన్ని ఒక సీనియర్ ఐఏఎస్ అధికారే స్వయంగా వెల్లడించారని అనిత పేర్కొన్నారు. "స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం కార్మికులు సంవత్సరాల తరబడి ఆందోళనలు చేస్తుంటే.. జగన్ కనీసం ఒక్కరోజు కూడా ధర్నా ప్రాంగణానికి వెళ్లి వారికి మద్దతు తెలపలేదు. అప్పట్లో కార్మికులను విమానాశ్రయానికి పిలిపించుకుని మాట్లాడిన జగన్.. ఇప్పుడు కూడా కార్మిక సంఘాల నాయకులను తన వద్దకే పిలిపించుకుని రాజకీయం చేస్తున్నారు" అని హోంమంత్రి మండిపడ్డారు.

ఒకప్పుడు తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిన విశాఖ స్టీల్ ప్లాంట్.. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి కృషితో 99 శాతం ఉత్పత్తి సామర్థ్యంతో పనిచేసే స్థితికి చేరుకుందని వంగలపూడి అనిత వెల్లడించారు. కూటమి ప్రభుత్వం కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉందంటూ ఆమె పలు కీలక అంశాలను ప్రస్తావించారు. స్టీల్ ప్లాంట్ ప్రమాదాల్లో మరణించిన కాంట్రాక్ట్ కార్మికుల కుటుంబాల్లో ఒకరికి తొలిసారిగా 'శాశ్వత ఉద్యోగం' కల్పించే చారిత్రాత్మక నిర్ణయాన్ని కేంద్ర ఉక్కు మంత్రి హెచ్.డి. కుమారస్వామి తీసుకున్నారని తెలిపారు.

మరణించిన కార్మికుల కుటుంబాలకు ప్రస్తుతం రూ. 60 లక్షల నుండి రూ. 1 కోటి వరకు బీమా ప్రయోజనాలు అందుతున్నాయని చెప్పారు. వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లలో ఒక్కసారి కూడా కేంద్ర ఉక్కు మంత్రిని విశాఖకు తీసుకురాలేకపోయారని, కానీ ప్రస్తుత కేంద్ర మంత్రి కుమారస్వామి స్వయంగా ప్లాంట్‌లో తెల్లవారుజాము వరకు ఉండి పరిస్థితులను సమీక్షించారని అనిత గుర్తుచేశారు.

గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఎల్జీ పాలిమర్స్ ప్రమాదంపై స్పందిస్తూ.. ఆ సంస్థ రూ. 150 కోట్ల బీమా చెల్లించాల్సి ఉండగా, జగన్ ప్రభుత్వం కేవలం రూ. 12 కోట్లు మాత్రమే కట్టించుకుని చేతులు దులుపుకుందని హోంమంత్రి ఆరోపించారు. అంతేకాకుండా, గంగవరం పోర్టులో ఏపీ ప్రభుత్వానికి రావాల్సిన 10.24 శాతం వాటాను కూడా గత వైసీపీ ప్రభుత్వమే వదులుకుందని విమర్శించారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ కాకుండా కాపాడింది తమ కూటమి ప్రభుత్వమేనని, ప్లాంట్ పరిరక్షణ విషయంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదని వంగలపూడి అనిత స్పష్టం చేశారు.

# మోదీ మైలురాయి.. ఆలయంలో కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ ప్రత్యేక పూజలు

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అరుదైన రాజకీయ మైలురాయిని చేరుకున్నారు. భారతదేశంలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రధానిగా అత్యధిక కాలం పదవిలో కొనసాగిన నేతగా ఆయన సరికొత్త రికార్డు సృష్టించారు. ఈ క్రమంలో స్వతంత్ర భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పేరిట ఉన్న రికార్డును మోదీ అధిగమించారు. ఈ చరిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకుని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ఢిల్లీలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

2014 మే 26న తొలిసారి ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నరేంద్ర మోదీ, 2026 జూన్ 10 నాటికి ఎన్నికైన ప్రధానిగా 4,399 రోజులు పూర్తి చేసుకున్నారు. గతంలో ఈ రికార్డు జవహర్‌లాల్ నెహ్రూ పేరిట ఉండేది. 1952లో జరిగిన తొలి సార్వత్రిక ఎన్నికల నుంచి 1964 మే 27 వరకు నెహ్రూ 4,398 రోజుల పాటు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రధానిగా బాధ్యతలు నిర్వహించారు. 2014, 2019, 2024 సార్వత్రిక ఎన్నికల్లో వరుసగా మూడుసార్లు విజయం సాధించడం ద్వారా మోదీ ఈ విశిష్ట ఘనతను సొంతం చేసుకున్నారు.

ఈ సందర్భంగా కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ బుధవారం ఢిల్లీలోని లోధి రోడ్డులో ఉన్న ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక

పూజలు చేశారు. ప్రపంచం అనేక సవాళ్లను ఎదుర్కొంటున్న ప్రస్తుత తరుణంలో, మోదీ నాయకత్వంలో దేశానికి స్థిరమైన పాలన లభించడం గర్వకారణమని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.క్లిష్టమైన ప్రపంచ పరిస్థితుల్లో భారతదేశానికి బలమైన, స్థిరమైన నాయకత్వం ఉండటం ఎంతో గర్వించదగ్గ విషయమని ఆయన అన్నారు. భవిష్యత్తులో కూడా ప్రధానమంత్రి ఇదే అంకితభావంతో, నిబద్ధతతో దేశానికి సేవ చేస్తారని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. దేశంలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికై అత్యధిక కాలం పనిచేసిన ప్రధానమంత్రిగా మోదీ ఒక సరికొత్త మైలురాయిని చేరుకున్నారని ఆయన కొనియాడారు.

# సరైన సమయంలో సరైన నాయకుడు మోదీ

న్యూఢిల్లీలో బుధవారం జరిగిన ఎన్డీయే భాగస్వామ్య పక్షాల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంపై ప్రశంసల వర్షం కురిపించారు. "సరైన సమయంలో, సరైన స్థానంలో దేశానికి లభించిన సరైన నాయకుడు నరేంద్ర మోదీ" అని చంద్రబాబు అభివర్ణించారు. ప్రధానిగా మోదీ 12 ఏళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని, ఆయనకు కృతజ్ఞతా తీర్మానాన్ని సభలో ప్రవేశపెట్టడం తనకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు.

ప్రధాని మోదీ ఎల్లప్పుడూ 'నేషన్ ఫస్ట్' అనే నినాదంతో పనిచేస్తారని చంద్రబాబు కొనియాడారు. ప్రపంచవ్యాప్తంగా యుద్ధాలు, ఆర్థిక మందగమనం వంటి అనేక సవాళ్లు ఎదురవుతున్నప్పటికీ, మోదీ తన సమర్థవంతమైన పాలనతో దేశ ఆర్థిక వ్యవస్థకు స్థిరత్వాన్ని చేకూర్చారని గుర్తుచేశారు. ఆయన నాయకత్వ పటిమ వల్లే భారత్‌లో ద్రవ్యోల్బణం అదుపులో ఉందని తెలిపారు. మోదీ ఎన్నడూ అలసిపోరని, నిత్యం ఉత్సాహంగా ఉంటూ అందరిలోనూ స్ఫూర్తిని నింపుతారని ప్రశంసించారు.

సాధారణంగా రాజకీయ కూటములు ఎన్నికల కోసమే ఏర్పడతాయని, కానీ ఎన్డీయే మాత్రం దేశం కోసం ఆవిర్భవించిన కూటమి అని చంద్రబాబు స్పష్టం చేశారు. కేవలం అధికారం కోసం కాకుండా దేశ ప్రయోజనాల పరమావధిగా ఎన్డీయే ప్రయాణం సాగుతోందని, వివిధ రాష్ట్రాల్లో ఈ కూటమి సాధిస్తున్న విజయాలే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలోనే 2047 నాటికి 'వికసిత్ భారత్' నిర్మాణం సాధ్యమవుతుందన్న ధీమా వ్యక్తం చేశారు. ప్రతి భారతీయుడి మనోభావాలను అర్థం చేసుకున్న గొప్ప నేత మోదీ అని, ఆయన నేతృత్వంలో భారత్ ప్రపంచంలోనే అగ్రగామి ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందన్న విశ్వాసాన్ని చంద్రబాబు వ్యక్తం చేశారు.

## దిగ్గజ దర్శకుడికి అధికారిక వీడ్కోలు.. తమిళనాడు ప్రభుత్వ కీలక నిర్ణయం

- మొదటి పేజి తరువాయి

ప్రభుత్వం వెల్లడించింది. భారతీరాజాకు అధికార లాంఛనాలతో తుది వీడ్కోలు పలకాలంటూ తమిళ ఫిల్మ్ యాక్టివ్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ (టీఎఫ్ఏపీఏ) చేసిన విజ్ఞప్తికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది.

అంతకుముందు టీఎఫ్ఏపీఏ ముఖ్యమంత్రికి ఒక విజ్ఞప్తి చేస్తూ, తమ వ్యవస్థాపకుడైన భారతీరాజాకు ప్రభుత్వ గౌరవం కల్పించాలని కోరింది. దీనిపై వెంటనే స్పందించిన సీఎం విజయ్, ప్రభుత్వ గౌరవ వందనంతో ఆయన అంత్యక్రియలు జరుగుతాయని హామీ ఇచ్చారు. ఈ నిర్ణయం పట్ల నిర్మాతల సంఘం హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా టీఎఫ్ఏపీఏ ఒక పత్రికా ప్రకటన విడుదల చేసింది. భారతీయ చలనచిత్ర రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన దార్శనికుడు భారతీరాజా అని కొనియాడింది. ఒక దర్శకుడిగా ఎన్నో అద్భుతమైన చిత్రాలను రూపొందించడమే కాకుండా, నటుడిగానూ తనదైన ముద్ర వేసి ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్నారని ప్రశంసించింది. కేంద్ర ప్రభుత్వం నుంచి పద్మశ్రీ (2004) పురస్కారంతో పాటు 6 జాతీయ చలనచిత్ర అవార్డులు, 6 తమిళనాడు రాష్ట్ర చలనచిత్ర అవార్డులు అందుకొని సినిమాకు గర్వకారణంగా నిలిచారని గుర్తుచేసింది. 2020లో నిర్మాతల సంక్షేమం కోసం భారతీరాజా ముందుండి 'తమిళ ఫిల్మ్ యాక్టివ్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్'ను స్థాపించారని, ఆయన నాయకత్వ పటిమతోనే ఈ సంఘం నేడు 400 మందికి పైగా క్రియాశీల నిర్మాతలతో బలంగా ఉందని అసోసియేషన్ తెలిపింది. నిర్మాతలు, దర్శకులు, నటీనటుల సంక్షేమం కోసం ఆయన నిరంతరం తపించారని, తమిళ సినిమా అభివృద్ధికి అంకితభావంతో పనిచేశారని కృతజ్ఞతాపూర్వకంగా స్మరించుకుంది.

**నివాళులర్పించిన సీఎం విజయ్**

అంతకుముందు భారతీరాజాకు సీఎం విజయ్ ఘన నివాళు లర్పించారు. చెన్నైలోని దర్శకుడి నివాసానికి వెళ్లిన ముఖ్యమంత్రి, ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన గాఢ సానుభూతిని తెలియజేశారు.

# ఓటరు జాబితాలపై మరింత అప్రమత్తంగా ఉండాలి

ప్రతి ఓటూ కీలకమే - వలస ఓటర్లపై ప్రత్యేక దృష్టి పెట్టండి

ఓటరు మ్యాపింగ్ విషయంలో బిఎల్ఏ లు శ్రద్ధ వహించాలి

అధికారులతో సమన్వయం ఎంతో అవసరం -స్థానిక సంస్థల ఎన్నికలకు సంసిద్ధం కావాలి

టిడిపి ముఖ్యనేతలకు ఎమ్మెల్యే ఇంటూరి కీలక సూచనలు






**కందుకూరు పెన్ పవర్, జూన్ 10**

ఓటరు మ్యాపింగ్ కు సంబంధించి బూత్ లెవెల్ ఏజెంట్లు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించి, ఓటరు జాబితా నుంచి అర్హుల ఓట్లు తొలగించకుండా శ్రద్ధ తీసుకోవాలని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సూచించారు. ఎన్నికల సంఘం అమలు చేస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంపై, క్లస్టర్ యూనిట్ ఇన్చార్జులు, బూత్ లెవెల్ ఏజెంట్లు, మండల గ్రామ, వార్డు అధ్యక్షులకు అవగాహన కల్పించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశానికి పార్టీ ముఖ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈనెల 15వ తేదీ నుంచి నెల రోజుల పాటు ప్రతి ఓటరు వివరాలను అధికారులు సేకరిస్తారని చెప్పారు. పూర్తి అడ్రస్, ఆధార్ నెంబరు, ఫోను నెంబరు, కొత్త ఫోటో... మరికొన్ని వివరాలను ఓటర్లు రెండు ఫారాలలో పూర్తిచేసి అధికారులకు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. 24 సంవత్సరాల తరువాత స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం జరుగుతున్నందున, ఏ ఒక్కరి ఓటు తీసివేయకుండా జాగ్రత్తలు వహించాలని ఎమ్మెల్యే సూచించారు. బూతు లెవెల్ ఏజెంట్లు ప్రతి ఓటర్ దగ్గర నుంచి సంబంధిత ఫారాలను పూర్తి చేయించి, బూత్ లెవెల్ అధికారికి అందించేలా చొరవ తీసుకోవాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు వివరించారు. ప్రతిరోజు కనీసం 50 ఫారాలను పూర్తి చేయాలన్నారు. ముఖ్యంగా బయట ప్రాంతాలకు వలసలు వెళ్లిన ఓటర్ల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. పార్టీ సానుభూతిపరుల ఓటు ఒక్కటి కూడా తొలగించకుండా చూసుకోవాలన్నారు. రివిజన్ కార్యక్రమం ప్రారంభానికి ముందు పార్టీ నేతలందరూ ఒకచోట కూర్చొని ఓటరు జాబితాలను ఒకసారి పరిశీలిస్తే, అందులో తప్పులు తెలుస్తాయని తద్వారా రివిజన్ కార్యక్రమంలో ఏం చేయాలన్న దానిపై అవగాహన వస్తుందని ఎమ్మెల్యే నాగేశ్వరరావు పేర్కొన్నారు. బూత్ లెవల్ ఏజెంట్లతో పాటు క్లస్టర్ యూనిట్ ఇన్చార్జిలు, పార్టీ అధ్యక్షులు సమన్వయంతో ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులు దొర్లకుండా చూడాలని కోరారు. రివిజన్ పూర్తయిన తర్వాత సెప్టెంబర్ నెలలో వచ్చే ఓటర్ జాబితాల ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు. గత సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ శ్రేణులు ఏ విధంగా కష్టపడ్డారో, అదేవిధంగా స్థానిక సంస్థల ఎన్నికల కోసం పనిచేసి తెలుగుదేశం పార్టీ సత్తా చాటాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ జరిగే నెల రోజులు పాటు, ప్రతిరోజు తాను అందరితో పర్యవేక్షిస్తానని ఎమ్మెల్యే చెప్పారు. నియోజకవర్గ పరిశీలకురాలు మట్టెం శ్రావణి రెడ్డి మాట్లాడుతూ కేవలం బిఎల్ఏలు మాత్రమే కాకుండా గ్రామాలలో పార్టీ ముఖ్య నేతలు అందరూ ఓటరు జాబితాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పార్టీ అధిష్టానం కూడా దీనిపై ప్రతిరోజూ రివ్యూ చేస్తుందన్నారు. ప్రతి పోలింగ్ బూత్ లో రివిజన్ కార్యక్రమం విజయవంతంగా జరిగేలా ప్రతి ఒక్కరూ కష్టపడాలని కోరారు. కందుకూరులోని టిడిపి కార్యాలయంలో ఈ సమావేశం జరగగా ముందుగా స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి ఎమ్మెల్యే నాగేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీల అధ్యక్షులు పూరిమిట్ల గురునాథం, రాచగర్ల సుబ్బారావు, జనిగర్ల నాగరాజు, బుసారెడ్డి కృష్ణారెడ్డి, మాదాల లక్ష్మీనరసింహం, క్లస్టర్ ఇంచార్జీలు కాకుమాని హర్ష, ఘట్టమనేని లక్ష్మీనరసింహం, బొద్దులూరి కొండలరావు, గొంది నర్సింగరావు, చిత్తూరు మల్లికార్జున, ఉమ్మనేని సుబ్బారావు, చిలకపాటి మధు, వడ్డెళ్ళ రవిచంద్ర, ఆవుల వాసు, బెల్లం కృష్ణమోహన్, పోలుబోయిన శ్రీనివాసులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పెన్ పవర్

MARKAPURAM మార్కాపురం

## మార్కాపురం - ప్రకాశం

# ఘనంగా పి.ఎం. అజయ్ రుణాల పంపిణీ

**34.50 లక్షల సబ్సిడీ లబ్ధిదారులకు రుణాలను అందజేసిన ఎమ్మెల్యే ముత్తుముల**





**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 10**

గిద్దలూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో బుధవారం డి.ఆర్.డి.ఏ. వెలుగు ఆధ్వర్యంలో గిద్దలూరు నియోజకవర్గంలో నిర్వహించిన పి.ఎం. అజయ్ రుణాల పంపిణీ కార్యక్రమంలో శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని 6 మండలాలకు చెందిన 31 మంది ఎస్సీ మహిళా లబ్ధిదారులకు రూ. 34 లక్షల 50 వేల రూపాయల సబ్సిడీని పి.ఎం. అజయ్ పథకం కింద మంజూరు అయిన చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి మాట్లాడుతూ, కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు పేద, మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక అభివృద్ధి కోసం అనేక సంక్షేమ, స్వయం ఉపాధి పథకాలను అమలు చేస్తున్నాయని తెలిపారు. పి.ఎం. అజయ్ రుణాల ద్వారా మహిళలు, యువత , స్వయం ఉపాధి రంగంలో ఉన్న వారు ఆర్థికంగా ఎదిగి, తమ కుటుంబాల అభివృద్ధికి ఎంతగానో తోడ్పడే అవకాశం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ రుణాలను సద్వినియోగం చేసుకొని చిన్న, మధ్య తరహా వ్యాపారాలను అభివృద్ధి పరచుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. తద్వారా ఆర్థిక స్వావలంబన సాధించడమే కాకుండా, భవిష్యత్తులో మరింత మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆటో, వెల్డింగ్, కిరాణా షాపులు, శారీ బిజినెస్, ఫోటో స్టూడియో మరికొన్ని వ్యాపారాల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించారు. ఈ కార్యక్రమంలో పి డి, డి.ఆర్.డి.ఏ. వెలుగు అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, పార్టీ నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు. ప్రభుత్వ ప్రోత్సాహంతో తమకు ఆర్థిక భరోసా కల్పించినందుకు రుణాలు పొందిన లబ్ధిదారులు ఎమ్మెల్యే ను ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

# తనువు మనస్సు ఆత్మలను ఏకం చేసే అద్భుత ప్రక్రియ ధ్యానం - జిల్లా కలెక్టర్ రాజాబాబు

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు జూన్ 10**

ఒత్తిడిని తగ్గించుకునేందుకు యోగా ఉత్తమ మార్గమని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు చెప్పారు. ప్రతి ఒక్కరూ చిన్ననాటి నుండే యోగ సాధన చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలో జరుగుతున్న యోగ సాధనలో భాగంగా బుధవారం సింగరాయకొండ మండలం పాకల బీచ్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ నూకసాని బాలాజీ, జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్. విజయ్ కుమార్ లతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ పంచభూతాల సంగమ ప్రాంతంలో ఉత్సాహంగా వారు యోగ సాధన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యోగా అంటే కేవలం కసరత్తు మాత్రమే కాదనీ, తనువును, మనస్సును, ఆత్మను ఏకం చేసే అద్భుతమైన ప్రక్రియ అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ చిన్ననాటి నుంచే యోగాను ఒక అలవాటుగా మార్చుకోవాలని, తద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి పునాది వేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజలందరి ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకునే ప్రభుత్వం 'యోగాంధ్ర' కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యతనిస్తుందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ నూకసాని బాలాజీ మాట్లాడుతూ, పర్యాటక ప్రాంతమైన పాకల బీచ్‌లో యోగా కార్యక్రమం నిర్వహించడం పర్యాటకానికి, ఆరోగ్యానికి రెండింటికీ మంచిదని అభిప్రాయపడ్డారు. ఎమ్మెల్యే బి.ఎన్. విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్య స్పృహతో యోగాను ఆచరించాలని కోరారు. ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో నైతిక విలువల పెంపునకు కూడా దోహదపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, వివిధ శాఖల సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు, స్థానిక ప్రజలు అత్యంత ఉత్సాహంతో పాల్గొన్నారు. పతంజలి యోగా సంస్థ నిపుణుల పర్యవేక్షణలో సముద్ర తీరంలో విద్యార్థులు ప్రదర్శించిన యోగాసనాలు అందరినీ ఆకట్టుకున్నాయి.





# పల్లెనిద్ర, గ్రీవెన్స్ రద్దు



**కందుకూరు పెన్ పవర్, జూన్ 10**

ఈనెల 11వ తేదీ సాయంత్రం చిన్న పవని గ్రామంలో నిర్వహించదలసిన 'పల్లెనిద్ర ' కార్యక్రమంతో పాటు 12 వ తేదీన లింగసముద్రం తహసిల్దార్ కార్యాలయ ఆవరణములో నిర్వహించవలసిన నియోజకవర్గస్థాయి 'మీకోసం ' కార్యక్రమాలను అనివార్య కారణాల వలన రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గ ప్రజలు దీనిని గమనించాలని ఆయన సూచించారు.

## పెద్దారవీడు నూతన తహసీల్దార్‌గా ఏ. సురేష్ బాధ్యతల స్వీకారం

**పెద్దారవీడు, జూన్10, పెన్ పవర్**

పెద్దారవీడు మండల నూతన తహసీల్దార్‌గా ఏ. సురేష్ బుధవారం నాడు బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జరిగిన బదిలీలలో భాగంగా ఆయన పెద్దారవీడు మండలానికి బదిలీ అయ్యారు. దీనికిముందు ఆయన కొనకనమిట్ల మండల తహసీల్దార్‌గా విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రెవెన్యూ సిబ్బంది, స్థానికులు నూతన తహసీల్దార్‌ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.



# గిట్టుబాటు ధర కోసం రోడ్డెక్కిన పొగాకు రైతులు

## -కందుకూరు వేలం కేంద్రంలో ఆందోళన -ధరలు పెంచాలని ప్రభుత్వానికి, కొనుగోలుదారులకు విజ్ఞప్తి

**కందుకూరు, పెన్ పవర్ జూన్10:**

పొగాకుకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ కందుకూరులోని 27వ వేలం కేంద్రం వద్ద పొగాకు రైతులు ఆందోళనకు దిగారు. వేలం కేంద్రం ప్రాంగణంలో ప్రారంభమైన నిరసన కాస్త రోడ్డుపై బైఠాయింపుగా మారడంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పొగాకు సాగు కోసం ఎకరాకు లక్షల రూపాయలు ఖర్చు చేసినప్పటికీ వేలం కేంద్రాల్లో ఆశించిన ధరలు లభించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎరువులు, పురుగుమందులు, కూలీల ఖర్చులు, విద్యుత్ చార్జీలు భారీగా పెరిగినా, పొగాకు ధరలు మాత్రం అందుకు అనుగుణంగా పెరగడం లేదని ఆరోపించారు. వేలం కేంద్రాలకు తీసుకొచ్చిన పొగాకుకు తక్కువ ధరలు ప్రకటించడంతో రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రస్తుత ధరలతో తమ పెట్టుబడులు కూడా తిరిగి రావడం కష్టమని, అప్పుల ఊబిలో కూరుకుపోతున్నామని రైతులు వాపోయారు. రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేసిన రైతులు, ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని గిట్టుబాటు ధరలు కల్పించాలని డిమాండ్ చేశారు. పొగాకు బోర్డు అధికారులు, కొనుగోలు సంస్థలు రైతుల సమస్యలను అర్థం చేసుకుని నాణ్యమైన పొగాకుకు తగిన ధర చెల్లించాలని కోరారు. పొగాకు సాగు ప్రకాశం జిల్లా రైతాంగానికి ప్రధాన ఆధారమని, ధరలు పడిపోతే వేలాది కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లో పడే పరిస్థితి ఏర్పడుతుందని రైతు నాయకులు తెలిపారు. రైతుల శ్రమకు తగిన ప్రతిఫలం అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆందోళన నేపథ్యంలో వేలం కేంద్రం వద్ద కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నప్పటికీ, రైతులు శాంతియుతంగా తమ నిరసన కొనసాగించారు. రైతుల డిమాండ్లపై అధికారులు ఎలా స్పందిస్తారన్నది ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. పెట్టుబడులకు తగ్గ ధర ఇవ్వాలి రైతు చెమటకు విలువ కల్పించాలి. గిట్టుబాటు ధరలు ప్రకటించే వరకు పోరాటం కొనసాగిస్తాం అని రైతులు హెచ్చరించారు.



# పి ఆర్ సి కమిషన్ ను వెంటనే నియమించాలి

### - ఏ పి జే ఏ సి అమరావతి ప్రకాశం జిల్లా శాఖ చైర్మన్ పిన్నిక మధుసూదన రావు డిమాండ్



**కలెక్టరేట్ పెన్ పవర్, ఒంగోలు జూన్ 10**

పిఆర్సి కమిషన్ వెంటనే నియమించాలని ఐ ఆర్ తక్షణమే ప్రకటించాలని ఏపీ జేఏసీ అమరావతి ప్రకాశం జిల్లా శాఖ జిల్లా చైర్మన్ పిన్నిక మధుసూదన్ రావు డిమాండ్ చేశారు. ఒంగోలు ఏపీ జేఏసీ అమరావతి ప్రకాశం జిల్లా శాఖ ఆధ్వర్యంలో రెవెన్యూ భవనంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మధుసూధన్ రావు మాట్లాడుతూ డిఎ, పిఆర్సి, ఎస్ఎల్ లకు సంబంధించి పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని కోరారు. కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, రిటైర్డ్ ఉద్యోగులకు గత ప్రభుత్వం తగ్గించిన అడిషనల్ క్వాంటం కు ఆఫ్ పెన్షన్ పునరుద్ధరించాలని, రిటైర్డ్ ఉద్యోగికి రావలసిన బకాయిలను పే స్లిప్పులో చూపించాలని వారు కోరారు. కేంద్ర ప్రభుత్వం మహిళా ఉద్యోగులకు ఇచ్చిన రెండు సంవత్సరాల చైల్డ్ కేర్ సెలవులను రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు కూడా అమలు చేయాలని, ఐదు రోజుల పని దినాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఇంకా అనేక సమస్యలను వారు మీడియా సమావేశంలో తెలియజేశారు. సమస్యలను పరిష్కరించని నేపథ్యంలో ఉద్యోగులందరూ ఉద్యమానికి సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. జనరల్ సెక్రటరీ ఎస్ పోలయ్య, ట్రెజరర్ జేబీఎస్ కుమార్, వైస్ చైర్మన్ ఊతకోలు శ్రీనివాసరావు, ఏపీహెచ్ఎం డిస్ట్రిక్ట్ జాయింట్ సెక్రటరీ యు. వెంకట్రావు, సెక్రటరీ కె.వెంకటేశ్వర్లు, ఒంగోలు డివిజన్ చైర్మన్ బి సాయి శ్రీనివాసరావు,జాయింట్ సెక్రటరీలు పి సురేష్ బాబు, ప్రశాంత్, బి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# బేస్తవారిపేటలో విషాదం

### ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య బేస్తవారిపేట



**గిద్దలూరు( బేస్తవారి పేట) పెన్ పవర్ జూన్ 10**

బేస్తవారిపేట పట్టణంలో ఒక విషాదకర ఘటన చోటుచేసుకుంది. పట్టణంలోని పాత స్టేట్ బ్యాంక్ ఎదురుగా ఉన్న ఓ ఇంట్లో సిందే మోష అనే వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. బుధవారం ఉదయం ఈ ఘటన వెలుగులోకి రావడంతో స్థానికంగా కలకలం రేగింది. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న బేస్తవారిపేట పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని, ప్రాథమిక పరిశీలన జరిపారు. అనంతరం తదుపరి ప్రక్రియ కోసం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు సిందే మోష ఆత్మహత్యకు గల ఖచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదు. దీనిపై పోలీసులు . మృతుని కుటుంబ సభ్యులను, స్థానికులను విచారిస్తున్నామని తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, అన్ని కోణాల్లోనూ దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు పోలీసుల సమగ్ర విచారణలో తెలియాల్సి ఉంది.

# ప్రధాని నరేంద్రమోదీ దీ చరిత్రాత్మక రికార్డ్

### మోదీజీ దిగ్విజయ సుపరిపాలనకు అభినందనలు బీజేపీ నాయకులు

**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 10**

భారతీయ జనతా పార్టీ గిద్దలూరులో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం 12 సంవత్సరాలు పూర్తి చేసి 13వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా ఈ దేశానికి ఆ ఆయన మరిన్ని సేవలు అందించాదాని ఆ భగవంతుడు ఆయనకి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని శ్రీ భవాని శంకర స్వామి దేవాలయము లో బిజెపి నాయకులు స్వామి వారికి అర్చన చేయించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం జిల్లా గిద్దలూరు నియోజకవర్గం బిజెపి పార్టీ బిఎల్ఎ -1 ఆకుల నాగేష్, జిల్లా ఉపాధ్యక్షులు మంచాల బ్రహ్మేశ్వర ప్రసాద్ బిజెపి గిద్దలూరు రూరల్ మండల అధ్యక్షుడు కె వెంకటేశ్వర్ రెడ్డి, బిజెపి పార్టీ కార్యవర్గ సభ్యులు తిరుపాలు రెడ్డి రాచర్ల మండలం అధ్యక్షుడు దూదేకుల మహేష్, రాచర్ల మండల బిజెపి సీనియర్ నాయకులు పులి నారాయణ మరియు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.





# ఎస్ఐఆర్ పై అప్రమత్తంగా ఉండాలి బొబ్బూరి రమేష్

**సి ఎస్ పురం, పెన్ పవర్ జూన్ 10**

కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఓటర్ల జాబితా సమగ్ర ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై తెలుగుదేశం పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో పూర్తి అవగాహనతో అప్రమత్తంగా ఉండాలని మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు, కనిగిరి ఎమ్మెల్యే, ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సూచనలతో మండల టిడిపి అధ్యక్షులు బొబ్బూరి రమేష్ అధ్యక్షతన మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా సమావేశంలో బొబ్బూరి రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ప్రతి నెల రెండవ బుధవారం కార్యక్రమాల పురోగతిని సమీక్షిస్తామని తెలిపారు ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హత కలిగిన ఒక్క ఓటరు పేరు కూడా జాబితా నుంచి తొలగింపునకు గురికాకుండా పార్టీ నాయకులు, బీఎల్ఎలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. జూన్ 15 నుంచి జూలై 15 వరకు బీఎల్వోలు నిర్వహించే ఎస్ఐఆర్ కార్యక్రమంలో బీఎల్ఎలు చురుకుగా పాల్గొని క్షేత్రస్థాయిలో బీఎల్వోలతో సమన్వయం చేసుకోవాలన్నారు.ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలిస్తూ కొత్త ఓట్ల నమోదు, మార్పులు, సవరణలు,



తొలగింపులకు సంబంధించిన దరఖాస్తులను సకాలంలో సమర్పించాలని, వాటికి సంబంధించిన రసీదులను తప్పనిసరిగా పొందాలని సూచించారు. ఓటర్ల జాబితాపై ప్రత్యేక దృష్టి సారించి ఎలాంటి పొరపాట్లు జరగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా గ్రామస్థాయిలో టిడిపి నాయకులు బిఎల్ఏలకు సూచనలు అందిస్తూ కార్యక్రమాన్ని పర్యవేక్షిం



చాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు నాగిశెట్టి చిన్న మాలకొండయ్య, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు కూటగుళ్ల మహబూబ్ బాషా, క్లస్టర్ ఇంచార్జి షేక్ రజ్జబ్ భాషా, యూనిట్ ఇన్చార్జీలు చావా చంద్రశేఖర్, షేక్ అక్బర్, కొమ్మినేని వెంకట్రావు, దాసరి మల్లికార్జున, మాజీ మండల పార్టీ అధ్యక్షులు పాలకొల్లు వెంకటరెడ్డి, గజ్జల కోటిరెడ్డి, రేనాటి వెంకటేశ్వర్లు, వల్లపు శెట్టి వెంకటనారాయణ, తదితరులు పాల్గొన్నారు.


# కందుకూరులో ఆదిత్య రెస్టారెంట్ విజయవంతంగా 16 ఏళ్లు పూర్తి

### -నాణ్యత, పరిశుభ్రత, వినియోగదారుల విశ్వాసమే విజయానికి పునాది

### -సహకరించిన ఖాతాదారులు, మిత్రులకు కృతజ్ఞతలు తెలిపిన అధినేత మద్రిపూడి శ్రీనివాసరావు

**కందుకూరు, పెన్ పవర్ జూన్ 10**

కందుకూరు పట్టణంలో కుటుంబ సమేతంగా భోజనం చేసేందుకు ఆధునిక సౌకర్యాలతో కూడిన రెస్టారెంట్లు అరుదుగా ఉన్న సమయంలో ప్రారంభమైన ఆదిత్య రెస్టారెంట్ విజయవంతంగా 16 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా రెస్టారెంట్ అధినేత మద్రిపూడి శ్రీనివాసరావు ఆనందం వ్యక్తం చేస్తూ, తమ సంస్థ అభివృద్ధికి తోడ్పడిన ఖాతాదారులు, మిత్రులు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు.సుమారు 16 సంవత్సరాల క్రితం కందుకూరులో కుటుంబ సభ్యులతో కలిసి విచ్చేసే అతిథులకు ఆహ్లాదకరమైన వాతావరణం, నాణ్యమైన ఆహారం అందించాలనే లక్ష్యంతో ఆదిత్య రెస్టారెంట్ను స్థాపించినట్లు ఆయన తెలిపారు. మహానగరాలకు దీటుగా విశాలమైన పార్కింగ్ సౌకర్యం, పరిశుభ్రమైన వాతావరణం, రుచికరమైన వంటకాలతో సంస్థకు ప్రత్యేక గుర్తింపు లభించిందన్నారు. వినియోగదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని 21 ఎయిర్ కండిషన్డ్ గదులతో కూడిన వసతి సౌకర్యాన్ని కల్పించామని, కుటుంబ వేడుకలు, సమావేశాలు, పుట్టినరోజు వేడుకలు, చిన్నపాటి కార్యక్రమాల కోసం మినీ ఫంక్షన్ హాల్ను అందుబాటులో ఉంచినట్లు వివరించారు. అలాగే వెజ్, నాన్-వెజ్ రెస్టారెంట్ విభాగాలను వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా నిర్వహిస్తూ ఉత్తమ సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు. నాణ్యత, రుచి, పరిశుభ్రత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా సేవలందించడం వల్లే ఆదిత్య రెస్టారెంట్కు ప్రజల్లో విశేష ఆదరణ లభించిందని ఆయన అన్నారు. గత 16 ఏళ్లుగా ఖాతాదారులు చూపిన ప్రేమాభిమానాలు, విశ్వాసమే తమ విజయానికి ప్రధాన కారణమని తెలిపారు. భవిష్యత్తులో కూడా మరింత మెరుగైన సేవలను అందించేందుకు కృషి చేస్తామని, ఇప్పటివరకు అందించిన సహకారం, ఆదరణ ఇకపై కూడా కొనసాగించాలని అధినేత మద్రిపూడి శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు.ఖాతాదారుల సంతృప్తే మా లక్ష్యం... వారి ప్రేమ, విశ్వాసమే మా బలం అని ఆయన పేర్కొన్నారు.




# బాలకృష్ణ జన్మదినోత్సవం సందర్భంగా మజ్జిగ పంపిణీ

### -స్కంధపురి సేవా సమితి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం



**కందుకూరు, పెన్ పవర్ జూన్ 10**

నందమూరి నటసింహం, హిందూపురం శాసనసభ్యుడు, పద్మభూషణ్ అవార్డు గ్రహీత నందమూరి బాలకృష్ణ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని స్కంధపురి సేవా సమితి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.స్థానిక అంబేద్కర్ విగ్రహం సమీపంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజలకు చల్లటి మజ్జిగను పంపిణీ చేసి వేసవి తాపం నుంచి ఉపశమనం కల్పించారు. మండుతున్న ఎండల్లో ప్రయాణికులు, కార్మికులు, స్థానిక ప్రజలకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడిందని నిర్వాహకులు తెలిపారు. ఈ సేవా కార్యక్రమానికి సహకరించి ముందుండి నిర్వహించిన స్కంధపురి సేవా సమితి సభ్యుడు దామా సురేష్ ను సమితి ప్రతినిధులు అభినందించారు. సమాజ సేవ పట్ల ఆయన చూపుతున్న నిబద్ధత ఇతరులకు ఆదర్శంగా నిలుస్తోందన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, సమాజానికి సేవ చేయాలనే సంకల్పంతో స్కంధపురి సేవా సమితి పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టనున్నట్లు వెల్లడించారు. సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలనే తపన ఉన్న ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి సమితి కార్యక్రమాలకు సహకరించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్కంధపురి సేవా సమితి సభ్యులు, బాలకృష్ణ అభిమానులు, స్థానిక ప్రముఖులు, పలువురు ప్రజలు పాల్గొన్నారు. ప్రజలకు సేవ చేయడమే నిజమైన జన్మదిన వేడుక అని పలువురు అభిప్రాయపడ్డారు.

# నియోజకవర్గం, మండల స్థాయి బి ఎల్ ఏ ల సమావేశం -ఎమ్మెల్యే ముత్తుముల

**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 10**

గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో బుధవారం నిర్వహించిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కార్యక్రమంలో పాల్గొన్న నాయకులకు , క్లస్టర్ ఇంచార్జి, బిఎల్ ఏ,కార్యకర్తలకు సర్ కార్యక్రమం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఓటరు జాబితాల సవరణ, కొత్త ఓటర్ల నమోదు, మార్పులు , తొలగింపుల ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హులైన ప్రతి ఒక్కరి ఓటరు నమోదు చేయించి వారికి ఓటు హక్కును వినియోగించుకునేల చూడాలని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించి, ఓటరు నమోదు ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని బి ఎల్ ఏ , మండల నాయకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని స్థానిక ప్రజా



ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వివాహ వేడుకలో పాల్గొన్న కదిరి పార్ధసారధి



**సి ఎస్ పురం, పెన్ పవర్ జూన్ 10**

మండలంలోని ఉప్పలపాడు గ్రామానికి చెందిన షేక్ నాయబ్ రసూల్ కుమారుడు మౌలాలి వివాహం సందర్భంగా బుధవారం కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల సెక్రటరీ కరెస్పాండంట్ కదిరి పార్ధసారధి పాల్గొని పెళ్లికుమారుడు మౌలాలిని ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమం లో పి. మల్లికార్జున రెడ్డి, నారాయణ రెడ్డి, టి బాబురావు, మస్తాన్ రెడ్డి,టి లక్ష్మి నారాయణ,వెంకటరెడ్డి, డాక్టర్ పి రఘుపతి, తదితరులు పాల్గొన్నారు.

# గోల్డ్ మెడల్స్ అందుకున్న స్పందన విద్యాసంస్థల ప్రిన్సిపల్ ఎం. సుస్మిత రెడ్డి



**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 10**

తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం లోబుధవారం జరిగిన 64వ స్నాతకోత్సవంలో స్పందన విద్యాసంస్థల ప్రిన్సిపల్ ఎం. సుస్మిత రెడ్డి అరుదైన ఘనతను సాధించారు. 2021 ఎమ్ ఏ ఇంగ్లీషు బ్యాచ్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి యూనివర్సిటీ టాపర్గా నిలిచి ఒక గోల్డ్ మెడల్ అందుకోగా, 2021 నుండి 2025 వరకు 5 సంవత్సరాలలోని ఎమ్ ఏ ఇంగ్లీషు బ్యాచులలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిగా మరో గోల్డ్ మెడల్ను సొంతం చేసుకున్నారు. ఆమె విద్యా ప్రావీణ్యాన్ని గుర్తిస్తూ శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం మరో రెండు ప్రత్యేక బహుమతులను కూడా ప్రదానం చేసినట్లు ప్రకటించింది. ఈ సందర్భంగా స్పందన విద్యాసంస్థల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు , తల్లిదండ్రులు సుస్మిత రెడ్డి ని అభినందిస్తూ, ఆమె మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# వివాహ వేడుకలకు హాజరైన చెరుకుపల్లి వెంకటరెడ్డి




**సి ఎస్ పురం, పెన్ పవర్ జూన్ 10**

మండలంలోని ఉప్పలపాడు గ్రామానికి చెందిన షేక్ నాయబ్ రసూల్ కుమారుడు మౌలాలి వివాహం సందర్భంగా బుధవారం సి ఎస్ పురం సింగిల్ విండో చైర్మన్ చెరుకుపల్లి వెంకటరెడ్డి హాజరై పెళ్లికుమారుడు మౌలాలిని ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో పులి రాజశేఖర్, షేక్ ఖాజావలి, తదితరులు పాల్గొన్నారు.

# కొమరోలు ఎంఈఓ 2 గా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసులురెడ్డి

## ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నేతలు, కార్యాలయ సిబ్బంది.





**కొమరోలు పెన్ పవర్ జూన్ 10**

కొమరోలు మండలం విద్యాశాఖ అధికారి 2 గా తలపురెడ్డి శ్రీనివాసులురెడ్డి బుధవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. కొమరోలు మండల విద్యాశాఖ అధికారి 2 పోస్టుకు ఏర్పడిన ఖాళీలో కొమరోలు మండలం తాటిచెర్ల మోటు లోని జిల్లా పరిషత్ హై స్కూల్లో ప్రధానోపాధ్యాయులు పనిచేస్తున్న తల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డిని ఎఫ్ఎసి ఎంఈఓ 2 గా నియమిస్తూ ఇటీవల గుంటూరు ఆర్జెడి లింగేశ్వర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఆ మేరకు శ్రీనివాసులు రెడ్డి బుధవారం కొమరోలు లోని మండల విద్యాశాఖ అధికారుల కార్యాలయానికి చేరుకొని ఎంఈఓ 2 గా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఆ సందర్భంగా మండలంలోని పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, యుటిఎఫ్, ఏపీటీఎఫ్, ఎస్టీయూ సంఘాల నేతలు, పలువురు ఉపాధ్యాయులు, కార్యాలయ సిబ్బంది శాలువా పూల మాలలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఆ సందర్భంగా తల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ, మండలంలో పాఠశాలల అభివృద్ధికి, విద్యాభివృద్ధికి, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కూడా ప్రభుత్వ ఆదేశాలను ఎప్పటికప్పుడు పాటిస్తూ విద్యాభివృద్ధికి కృషి చేస్తూ ప్రభుత్వ ఆశయాన్ని నెరవేర్చాలని కోరారు. వేసవి సెలవుల అనంతరంఈనెల 12వ తేదీన పాఠశాలలు పునః ప్రారంభం కానున్నాయని, అందువల్ల ఉపాధ్యాయులందరూ తమ విధులలో చేరి ప్రభుత్వం సరఫరా చేసిన పాఠ్య పుస్తకాలు తదితర సామాగ్రిని విద్యార్థులకు పంపిణీ చేయాలని కోరారు. అధికారులు పాఠశాలలను సందర్శించి తనిఖీ చేస్తారనే భావనతో కాకుండా, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తమవంతుగా తమ విధులను అంకితభావంతో అమలు చేయాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తు తరగతి గదులలో తీర్చిదిద్దబడుతుందనే మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం సూక్తులను అందరూ పాటిస్తూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని అంతేకాక అర్ధాంతరంగా చదువులు మానివేసిన విద్యార్థులను తిరిగి పాఠశాలలో చేర్చుకోవాలని ఆయన కోరారు. ఐదు సంవత్సరాల వయస్సు నుండి ప్రతి చిన్నారి పాఠశాలకు వచ్చే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ప్రతి పాఠశాల అభివృద్ధి చెంది విద్యార్థులందరూ విద్యావంతులైతే ఆ గ్రామానికి మండలానికి, మార్కాపురం జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతులు వస్తాయని, అందువల్ల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాఠశాలల అభివృద్ధికి, విద్యాభివృద్ధికి ప్రణాళిక బద్దంగా కృషి చేయాలని ఆయన కోరారు. తాను ఉపాధ్యాయులకు అందుబాటులో ఉంటానని , ఎలాంటి సమస్య ఎదురైనా తనకు తెలియజేసి వాటి పరిష్కారానికి తనకు సహకరించాలని ఆయన కోరారు. ఎంఈఓ 2 గా ఉద్యోగ బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా తనను ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపిన ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులకు శ్రీనివాసులు రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఆ కార్యక్రమంలో ఎంఈఓ వెంకటేశ్వర్లు, కొమరోలు,అల్లినగరం, రాజుపాలెం ,బొడ్డువాని పల్లె తదితర ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శివ నాగేశ్వరరావు, మామిడి పద్మజ ,చంద్రశేఖర్, శ్రీనివాసులు, పలు పాఠశాలల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు ,ఎంఆర్సి కార్యాలయ ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ పసుపులేటి వెంకటేశ్వర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్ ఎం రవీంద్రారెడ్డి. సీఆర్పీలు వై రామాంజి, కే పుల్లయ్య ,ఆదినారాయణ, ఆంజనేయులు ఐఇఆర్టీలు శ్రీనివాస రెడ్డి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పోలింగ్ కేంద్రంలో బిఎల్ఏ లను నియమించాలి

## బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నరాల శ్రీనివాసులురెడ్డి



**సి ఎస్ పురం, పెన్ పవర్ జూన్ 10**

కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఓట్ల జాబితా సమగ్ర ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమానికి మండలంలోని ప్రతి పోలింగ్ కేంద్రమునందు బిజెపి పార్టీ తరఫున బిఎల్ఏ లను నియమించాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కనిగిరి నియోజకవర్గ బిఎల్ఏ 1 నరాల శ్రీనివాసులురెడ్డి అన్నారు మండల కేంద్రంలోని సి. ఎస్. పురంలో బుధవారం కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఓటర్ల జాబితా సమగ్ర ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమానికి సంబంధించి బీఎల్ఏల నియామక పత్రాలను బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు, కనిగిరి నియోజకవర్గ బీఎల్ఏ-1 నరాల శ్రీనివాసులు రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 15 నుండి జూలై 16 వరకు నిర్వహించనున్న ఎస్ఐర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో పార్టీ శ్రేణులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. మండలంలోని ప్రతి పోలింగ్ కేంద్రానికి బీఎల్ఏలను నియమించి, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని అన్నారు.అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడంతో పాటు, అనర్హుల పేర్లను తొలగించి పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపొందించేందుకు బీఎల్వోలతో సమన్వయంగా పనిచేయాలని బీఎల్ఏ లకు సూచించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు నరసింహులు , ఇండ్ల వెంకట సత్యం, కార్యకర్తలు మరియు బీఎల్ఏలు పాల్గొన్నారు.

# జూలై 11 జాతీయ లోకదాలత్

## కక్షి దారులు సద్వినియోగం చేసుకోవాలి

## రాజీమార్గమే రాజమార్గం

## అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కె. భరత్ చంద్ర




**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 10**

జూలై 11 వ తేదీన జరగబోయే జాతీయ లోక్ అదాలత్ గురించి పోలీస్ అధికారులతో గిద్దలూరు మొదటి అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కె. భరత్ చంద్ర బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. గిద్దలూరు కోర్టుల పరిధిలోని ఆరు మండలాల పోలీస్ అధికారులతో జరిగిన సమీక్ష సమావేశంలో రాజీపడదగిన క్రిమినల్ కేసులు నందు కక్షిదారులను గుర్తించి ,వారి కేసులను రాజీ చేసుకోవడం ద్వారా, విలువైన సమయమును , ధనమును ఆదా చేసుకుంటా రని, అప్పీలు లేని అవార్డును పొందవలసినదిగా అవగాహన కల్పించాలని జడ్జి పోలీస్ అధికారులకు తెలియజేసారు. ఈ జాతీయ లోక్ ఆదాలత్ నందు అన్ని రకముల సివిల్ కేసులు, భరణం, గృహహింస ,చెక్ బౌన్స్, రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, న్యాయస్థానాల వరకు వెళ్ళని ప్రీ లిటిగేషన్ కేసులు రాజీ చేసుకుని, ప్రశాంతమైన జీవితమును గడపాలని ఆయన కక్షిదారులకు పిలుపునిచ్చారు. ఎక్కువ కేసులు రాజీ అయ్యేలా చర్యలు చేపట్టవలసినదిగా పోలీస్ అధికారులకు జడ్జి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు అర్బన్ సీఐ కె. సురేష్, అర్ధవీడు సబ్ ఇన్స్పెక్టర్ ఎం శివ నాంచారయ్య, గిద్దలూరు, బేస్తవారిపేట, కంభం ,రాచర్ల కోర్టు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్ బాధితుల పరామర్శలో కదిరి బాబురావు

**సి ఎస్ పురం, పెన్ పవర్ జూన్ 10**

విశాఖ ఉక్కు కర్మాగారంలో జరిగిన ఘోర ప్రమాదంలో 9 మంది కార్మికులు మృతి చెందారు .బాధితులను పరామర్శించేందుకు బుధవారం వైఎస్సార్ సిపి పార్టీ అధినేత ,మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి విశాఖపట్నం వచ్చారు .విశాఖ పట్నం విమానాశ్రయంలో పార్లమెంట్ వైసీపి పరిశీలకులు , కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు స్థానిక జిల్లా వైసీపి నేతలతో కలిసి స్వాగతం పలికారు .వైఎస్ జగన్మోహన్ రెడ్డి వెంట సెవెన్ హిల్స్ ,కిమ్స్ ఐకాన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతన్న బాధితుల పరామర్శలో పాల్గొన్నారు .విశాఖ ఉక్కు కర్మాగారంలో 9 మంది మృత్యువాత పడటం అనేక మంది గాయాలు కావడం బాధాకరమన్నారు .ఉత్పత్తి మీద ఉన్న శ్రద్ధ నిర్వహణపై లేక పోవడమే ప్రమాదానికి కారణమన్నారు .ప్రమాద బాధిత కుటుంబాలకు వైసీపి పార్టీ శ్రేణులు అండగా ఉండాలని జగన్మోహన్ రెడ్డి సూచించినట్లు కదిరి బాబురావు తెలిపారు .ఈ కార్యక్రమంలో శాసనమండలి ప్రతిపక్ష నేత ,మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ,మాజీ ఎంపీ బొత్స ఝాన్సీ రాణి ,విశాఖ జిల్లా వైసీపి అధ్యక్షులు కేకే రాజు ,మాజీ మంత్రులు గుడివాడ అమర్నాద్ రావు ,కరణం ధర్మశ్రీ ,భీమిలి ఇంచార్జి ,విజయనగరం జడ్పి చైర్మన్ మజ్జి శ్రీనివాస్ ,మాజీ ఎమ్మెల్యేలు, ఇంచార్జిలు ఉన్నారు.





# క్రీడాకారులు ముందంజలో ఉండాలి

## - తలతోటి మస్తాన్ -క్రీడాకారిణి మానసకు 50 వేలు ఆర్థిక సహాయం అందజేత

**కందుకూరు పెన్ పవర్, జూన్ 10**

క్రీడాకారులు తమ నైపుణ్యంతో ముందంజలో ఉండాలంటే వారికి ప్రతి ఒక్కరి సహకారం ఎంతైనా అవసరం ఉంటుందని టిడిపి నాయకులు తలతోటి మస్తాన్ అన్నారు. పట్టణంలోని బృందావనం కాలనీకి చెందిన పొనుగోటి మానస తన క్రీడా నైపుణ్యంతో హ్యాండ్ బాల్ లో ఇండియా తరపున ఆడేందుకు సెలెక్ట్ అయింది. అయితే ఆమె కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న టిడిపి నాయకులు తలతోటి మస్తాన్ మానసకు తనకు చేతనైన సహాయం చేసేందుకు ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా పట్టణంలోని శ్రీరామ్ నగర్ కాలనీలో తలతోటి మస్తాన్ తన నివాసంలో పొనుగోటి మానసకు 50 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మానస మాట్లాడుతూ ఇప్పటికే నాలుగు సార్లు దేశం తరపున ఆడేందుకు సెలెక్ట్ అయ్యానని అయితే మా కుటుంబ ఆర్థిక పరిస్థితుల వలన వెళ్లలేకపోయానని ఆవేదన వ్యక్తం చేసింది. నా భర్త సహకారంతో ప్రస్తుతం హ్యాండ్ బాల్ పోటీలకు ఇండియా తరపున సెలెక్ట్ అయి ఆడేందుకు వెళుతున్నానని అందుకు సహకరించిన తలతోటి మస్తాన్ కు మా కుటుంబం ఎప్పుడు రుణపడి ఉంటుందని ఆమె అన్నారు. దేశం తరపున ఆడి దేశ ప్రతిష్టను పెంచే విధంగా గెలుపొంది మెడల్ ను తీసుకొస్తానని ఆమె తెలిపింది. టిడిపి నాయకులు తలతోటి మస్తాన్ మాట్లాడుతూ కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఇచ్చిన స్ఫూర్తితో పొనుగోటి మానస భవిష్యత్తు కోసం సహాయం చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఆర్థిక సహాయం చేయగలిగే స్తోమత కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ ఇలాంటి మట్టిలో మాణిక్యాలకు అండగా ఉండాలని పిలుపునిచ్చారు. దాంతో వారు మరింత ఉత్సాహంతో క్రీడలలో పాల్గొని రాణిస్తూ దేశానికి, పుట్టిన ప్రదేశానికి మంచి పేరు తీసుకువచ్చేలా ప్రయత్నం చేస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పొనుగోటి మానస కుటుంబ సభ్యులు ఉన్నారు.



# వెలుగు కార్యాలయంలో డీఆర్డీఏ పీడీ సమీక్ష

## సర్వేలు, ఉపాధి ప్రాజెక్టులు, ఐవీఆర్ఎస్ కాల్స్‌పై దిశానిర్దేశం



**పుల్లల చెరువు పెన్ పవర్ జూన్ 10**

మండలంలోని వెలుగు కార్యాలయంలో బుధవారం డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఆధ్వర్యంలో గ్రామ సంఘాల (వీవోలు)తో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ ప్రాజెక్టుల అమలు తీరుపై వీవోల వారీగా సమగ్రంగా సమీక్ష చేపట్టి, ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ముఖ్యమైన అంశాలపై దిశానిర్దేశం చేశారు.సమావేశంలో ముఖ్యంగా ఏసీఎల్పీ-2026-27 సర్వే పురోగతిపై చర్చించారు. ఈ సర్వేలో భాగంగా పుల్లలచెరువు మండలంలోని అన్ని స్వయం సహాయక సంఘాల సభ్యుల వద్దకు వెళ్లి బయోమెట్రిక్ నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. రుణాలు కావాలనుకున్నా, వద్దనుకున్నా ప్రతి సభ్యుడు తప్పనిసరిగా బయోమెట్రిక్ నమోదు చేయించుకోవాలని స్పష్టం చేశారు. ఈ ప్రక్రియ ద్వారా భవిష్యత్తులో ప్రభుత్వ పథకాల అమలు మరింత పారదర్శకంగా జరుగుతుందని వివరించారు.అలాగే మహిళల ఆర్థిక సాధికారతకు దోహదపడే మినీ డెయిరీలు, డెయిరీ యూనిట్లు, కోళ్ల పెంపకం, గొర్రెలు, మేకల పెంపకం, అరకు కాఫీ, చాయ్ తోటలు, గేట్స్ ఆఫ్ ఇండియా, వెదురు బొంగుల పెంపకం తదితర జీవనోపాధి ప్రాజెక్టుల పురోగతిపై కూడా సమీక్ష నిర్వహించారు. ఆయా కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేసి మహిళలకు స్థిరమైన ఆదాయం వచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.మండలంలో ఆన్‌లైన్ ద్వారా గౌరవ వేతనం పొందుతున్న 36 మంది వీవోలలో కేవలం 23 మంది మాత్రమే సమావేశానికి హాజరుకావడంపై ప్రాజెక్టు డైరెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. సమావేశానికి గైర్హాజరైన వారికి నోటీసులు జారీ చేసి, భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఐవీఆర్ఎస్ కాల్స్ ప్రాముఖ్యతపై కూడా అవగాహన కల్పించారు. ప్రతి నెల స్వయం సహాయక సంఘాల సమావేశాలు క్రమం తప్పకుండా జరుగుతున్నాయా, డ్వాక్రా రుణాల పంపిణీ జరుగుతోందా అనే అంశాలపై సభ్యులకు ఫోన్ కాల్స్ వస్తాయని, సంబంధిత సమాచారం సరైనదైతే ఫోన్‌లో '1' నొక్కి స్పందించాలని వివరించారు.అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల మంది మహిళలను ఉమెన్ ఎంటర్‌ప్రెన్యూర్స్‌గా తీర్చిదిద్దేందుకు సెర్ప్ ఆధ్వర్యంలో ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై కూడా సభ్యులకు అవగాహన కల్పించాలని సూచించారు.మహిళా సంఘాల అభివృద్ధి, ఉపాధి అవకాశాల విస్తరణ, ప్రభుత్వ పథకాల సద్వినియోగం కోసం వీవోలు చురుకుగా పనిచేయాలని ప్రాజెక్టు డైరెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పుల్లల చెరువు ఏపీఎం వెంటయ్య, సీసీ ఎలీషా,వెలుగు సిబ్బంది, వీవోలు, సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# దొనకొండలో జిల్లా కలెక్టర్ పర్యటన

**దొనకొండ జూన్ 10 పెన్ పవర్**

దొనకొండలో పారిశ్రామిక అవసరాలకు అందుబాటులో ఉన్న భూముల సమగ్ర వివరాలను రెండు వారాలలోగా ప్రభుత్వానికి నివేదిస్తామని జిల్లా కలెక్టర్ శ్రీ పి.రాజబాబు తెలియజేశారు. బుధవారం జాయింట్ కలెక్టర్ కుమారి అద్దంకి ఆర్డిఓ విజయ జ్యోతి కుమారీలతో దొనకొండ మెగా పారిశ్రామిక హబ్ లోని వివిధ బ్లాకులు సందర్శించారు. పరిశ్రమల స్థాపనకు వచ్చిన ప్రతిపాదనలు అవసరతలు స్థానిక పరిస్థితులపై ఆయన ఆరా తీశారు. అనంతరం ఆయా అంశాలపై తహసిల్దార్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. దొనకొండ ప్రాంతాన్ని 25 వేల ఎకరాలతో పారిశ్రామిక హబ్ గా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. ఇప్పటికే బీడీఎల్, ఏపీ జి ఈ సి, భవ్య ఇండస్ట్రీ సంస్థలు ఎక్కడ పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చాయన్నారు. ప్రభుత్వ పట్టా అసైన్డ్ పోరంబోకు తదితర రకాల భూముల సర్వేలు కూడా ఈ రెండు వారాలు లాగా పూర్తిచేసి ప్రభుత్వానికి నివేదిక పంపుతామన్నారు. నీటి ఇబ్బందులు తొలగించాము. దొనకొండ మండలంలో త్రాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ప్రాంతంలో ట్యాంకర్ల ద్వారా మంచినీరు సరఫరా చేసిన వారికి బిల్లులకు పూర్తిస్థాయిలో చెల్లించామన్నారు. త్వరలోనే వెలుగొండ ప్రాజెక్టు ద్వారా కూడా ఈ ప్రాంతానికి నీళ్లు రప్పించి పారిశ్రామికంగా అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారి వెంట మండల తహసిల్దార్ బి రమాదేవి మండల అభివృద్ధి అధికారి వసంతరావు నాయక్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగులతో కలిసి పోరాటానికి సిద్ధం కండి- పెన్షనర్లకు పిలుపు



**గిద్దలూరు, పెన్ పవర్ జూన్ 10**

చంద్రబాబు నాయుడు నాయకత్వం వహిస్తున్న కూటమి ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టి రెండేళ్ళు గడిచినా ఉద్యోగులు, పెన్షనర్ల ఆర్థిక పరమైన అంశాల్లో నిర్లిప్తత అలాగే ఉన్నందున ఉద్యోగులతో కలిసి పెన్షనర్లు కూడా పోరాట బాట పట్టాలని విశ్రాంత ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు గోటికె రవీంద్రనాథ రెడ్డి పిలుపునిచ్చారు.ఇటీవల ఉద్యోగుల అమరావతి జేఏసీ కార్యవర్గ సమావేశం తీర్మాణాల నేపథ్యంలో పెన్షనర్లు కూడా ఆ దిశగా అడుగులు వేయాల్సి ఉందని ఓ పత్రికా ప్రకటన విడుదల చేసారు. అందులో ఆయన ప్రధాన డిమాండ్లు ప్రస్తావించారు 12వ పి.ఆర్.సి కమీషన్ ను నియమించి,మధ్యంతర భృతిని వెంటనే ప్రకటించాలన్నారు.2018,2019 నుంచి పెన్షనర్లకు రావాల్సిన వివిధ డి.ఏ బకాయిలు విడుదల చేయాలని కోరారు.నగదు రహిత ఆరోగ్య చికిత్సలు జరిగేలా చూడాలని కోరారు.

# కటారి రాజు సేవలు మరువలేనివి

## పొదిలి మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ ఇమాంస స్పష్టం

**పొదిలి, పెన్ పవర్, జూన్ 10**

దివంగత మాజీ మండల పరిషత్ అధ్యక్షులు, ఆర్.ఎం.పి వైద్యులు కటారి రాజు సేవలు మరువలేనివని పొదిలి మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంస అన్నారు. బుధవారం నాడు పొదిలిలో కటారి రాజు జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో పాల్గొన్నారు కటారి రాజు తన వైద్య సేవల ద్వారా పేదల డాక్టర్ గా పేరు పొందారని చెప్పారు. అలాగే తన రాజకీయ జీవితంలో కూడా ఎటువంటి మచ్చ లేకుండా ప్రజలకు సేవ చేయడమే ధ్యేయంగా పనిచేశారని ఇమాంస గుర్తు చేశారు. అటువంటి మంచి వ్యక్తితో తమకు అనుబంధం ఏర్పడడం తమకు ఎంతో గర్వకారణమని ఇమాంస అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఇమాంసతోపాటు కటారి రాజు తనయుడు భరత్ చంద్ర, రిటైర్డ్ హెడ్మాస్టర్ కోదండరామిరెడ్డి, మాజీ వార్డు సభ్యులు మస్తాన్, కాసిం పీరా, చిన్న రాజు, డాక్టర్ పవన్, డాక్టర్ సంధాని భాష నరసింహారాజు తదితరులు పాల్గొన్నారు.



# తెలుగుదేశం పార్టీని గ్రామస్థాయి నుంచి అభివృద్ధి చేయాలి

## బోగస్ ఓట్ల గుర్తింపు తొలగింపు బిఎల్ ఏలదే బాధ్యత -ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి

**కొమరోలు పెన్ పవర్ జూన్ 10**

తెలుగుదేశం పార్టీ బలోపేతానికి గ్రామస్థాయి నుంచి పార్టీ శ్రేణులు కార్యకర్తలు కృషి చేయాలని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సోదరులు గిద్దలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. కొమరోలు లోని మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముత్తుముల సంజీవరెడ్డి నివాస గృహ ప్రాంగణంలో బుధవారం కొమరోలు మండల స్థాయి తెలుగుదేశం పార్టీ సమావేశం జరిగింది ఆ సమావేశానికి కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ అధ్యక్షత వహించగా గిద్దలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి, గిద్దలూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి, డైరెక్టర్లు షేక్ హసీనా ,బిజ్జాల తిరుమలరెడ్డి, కొమరోలు, ఎడమ కళ్ళు సహకార సంఘం అధ్యక్షులు ముత్తుముల సంజీవరెడ్డి, బిజ్జం రవీంద్రారెడ్డి, కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు వీరం రెడ్డి శంకర్ రెడ్డి తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆ సందర్భంగా కృష్ణ కిషోర్ రెడ్డి మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ బలోపేతానికి మండలంలోని పార్టీ శ్రేణులు, కార్యకర్తలు గ్రామస్థాయి నుంచి కృషి చేయాలని కోరారు. బోగస్ ఓట్ల గుర్తింపు, తొలగింపు బాధ్యత బి ఎల్ ఎ లదే నని తెలిపారు, ఈనెల 15వ తేదీ నుంచి నిర్వహించనున్న ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో బి ఎల్ ఎ లు కీలక పాత్ర పోషించాలని ఆయన సూచించారు, ఏ పార్టీ వారైనప్పటికీ అర్హులైన వారి ఓట్లను ఉద్దేశపూర్వకంగా తొలగించే ప్రయత్నం చేయవద్దని, అయితే బోగస్ ఓట్లను, స్థానికంగా లేని వారి ఓట్లను గుర్తించి వారి ఓట్లను తొలగింప చేసేందుకు చర్యలు తీసుకోవాలని ,అంతేకాక కొత్తగా అర్హులైన





యువతీ యువకుల ఓట్లను చేర్పించడం , జాబితాలో గతంలో జరిగిన పొరపాట్లను గుర్తించి వాటిని సవరించటం, మరణించిన వారిని గుర్తించి వారి పేరు తొలగించడం లాంటి కార్యక్రమాలు చురుకుగా సాగించాలని కోరారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలు ఎంతో కీలకమైనవని అందువల్ల ఆ ఎన్నికలలో పార్టీ బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించేందుకు గ్రామ స్థాయి నుంచి పార్టీ శ్రేణులు కార్యకర్తలు ఇప్పటినుంచి నిరంతరం కృషి చేయాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారాధ్యంలోని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల తో పాటు గిద్దలూరు నియోజకవర్గంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో గత రెండేళ్లుగా జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేస్తూ ప్రచారం సాగించాలన్నారు. ఒక వ్యక్తికి ఒకే నియోజకవర్గంలో రెండు చోట్ల ఓటు ఉండకూడదని అలాంటి వారిని గుర్తించి వారికి ఇష్టమైన చోట ఓటు హక్కు కలిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. టీడీపీ నాయకులు కార్యకర్తలు ప్రతి మొదటి బుధవారం గ్రామస్థాయిలో జరిగే సమావేశంలో పాల్గొనాలని, అదేవిధంగా ప్రతి రెండవ బుధవారం మండల స్థాయిలో, ప్రతి మూడవ బుధవారం నియోజకవర్గ స్థాయిలో సమావేశాలు జరుగుతూ ఉంటాయని ,అందువల్ల గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుంటూ వాటిని సమావేశాల్లో చర్చించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని ఆయన కోరారు. ఆ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, దద్దవాడ మాజీ సర్పంచ్ బిజ్జం వెంకట్రాంరెడ్డి , మాజీ సహకార సంఘం అధ్యక్షులు పులకుర్తి వెంకటేశ్వర్లు, గిద్దలూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ షేక్ హసీనా, ముత్తుముల ఎల్లారెడ్డి, పేరాల లక్ష్మీనరసయ్య తో పాటు మండలంలోని అన్ని గ్రామాల తరలివచ్చిన బిఎల్ఎలు యూనిట్ ఇన్చార్జీలు గ్రామస్థాయి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# ఇండికేటర్లు వాడండి.. ప్రమాదాలను అరికట్టండి..

### ఆటో డ్రైవర్లకు గిద్దలూరు రూరల్ సీఐ రామకోటయ్య సూచనలు...




**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 10**

రోడ్డు ప్రమాదాల నివారణలో ఆటో డ్రైవర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని గిద్దలూరు రూరల్ సీఐ రామకోటయ్య సూచించారు. పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో ఆటో డ్రైవర్లకు పలు కీలక సూచనలు చేస్తూ ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కల్పించారు. మూలమలుపులు తిరిగే సమయంలో తప్పనిసరిగా ఇండికేటర్లు ఉపయోగించాలని, దీంతో వెనుక నుంచి వచ్చే వాహనదారులకు ముందస్తు సమాచారం అందడంతో ప్రమాదాల అవకాశాలు గణనీయంగా తగ్గుతాయని ఆయన తెలిపారు .అలాగే ఆటోల్లో నిర్ణీత పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదని, ఓవర్‌లోడింగ్ కారణంగా ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని హెచ్చరించారు. ప్రతి ఆటో డ్రైవర్ తన వద్ద డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు వాహనానికి సంబంధించిన అన్ని ధ్రువపత్రాలను తప్పనిసరిగా కలిగి ఉండాలని సీఐ సూచించారు, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించడం వల్ల చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, డ్రైవర్లు అప్రమత్తంగా వ్యవహరించి ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా విలువైన ప్రాణాలను కాపాడవచ్చని సీఐ రామకోటయ్య అన్నారు. ప్రమాదరహిత సమాజ నిర్మాణానికి ఆటో డ్రైవర్లు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.

# అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

### మండలం సమావేశాలకు హాజరు కాని మండలం అధికారులపై ఆగ్రహం




**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 10**

గిద్దలూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మండల పరిషత్ అధ్యక్షులు కడప లక్ష్మీ వంశీధర్ రెడ్డి ఆధ్వర్యంలో పలు శాఖల పై సమీక్ష సమావేశం నిర్వహించి మండలము లో చేపట్ట వలసిన కార్యక్రమంపై తగు సూచనలు జారీ చేశారు సర్వసభ్య సమావేశం నకు గైర్హాజరు అయిన మండల స్థాయి అధికారులు పై త్రీవ ఆగ్రహం వ్యక్త పరచి తదుపరి చర్యలు తీసుకోవాలని మండల పరిషత్ అభివృధి అధికారి ని కోరారు. ఈ సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బైలడుగు బాలయ్య మండల ప్రాదేశిక సభ్యులు, మండల పరిషత్ అభివృధి అధికారి కె సీతా రామారావు పాల్గొన్నారు.

# యోగాతోనే ఆరోగ్యకరమైన జీవితం

### పొదిలి మున్సిపల్ కమిషనర్ మారుతి రావు స్పష్టం



**పొదిలి, పెన్ పవర్, జూన్ 10**

యోగాతోనే ఆరోగ్యకరమైన జీవితం సాధ్యపడుతుందని పొదిలి మునిసిపల్ కమిషనర్ ఏ. మారుతి రావు అన్నారు. బుధవారం నాడు పొదిలిలో జరుగుతున్న యోగా కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. అలాగే కమిషనర్ మారుతి రావు కూడా యోగ ఆసనాలు వేసి, అందరికీ మార్గదర్శకంగా నిలిచారు. ఈ సందర్భంగా కమిషనర్ మారుతి రావు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ప్రతి వ్యక్తి ఎంతో కొంత శారీరక శ్రమ చేయాల్సిన అవసరం ఉందన్నారు. శారీరక శ్రమ చేయడం వల్ల వ్యాధులకు దూరం కావచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. అందువల్లనే ప్రతి సచివాలయ పరిధిలో 50 మందిని గుర్తించి, వారికి యోగా పట్ల అవగాహనతో కూడిన శిక్షణ ఇవ్వనున్నట్లు కమిషనర్ మారుతి రావు చెప్పారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో యోగా శిక్షణ కార్యక్రమాలు జరుగుతున్నట్లు ఆయన చెప్పారు.

# భర్త గొడ్డలి వేటుకు భార్య మరియ జ్యోతి హతం

### సరివిరెడ్డి పల్లెలో జరిగిన దారుణం





**కొమరోలు పెన్ పవర్ జూన్ 10**

భర్త దావీదు మద్యానికి బానిస కావటంతో పాటు భార్యాభర్తల మధ్య వచ్చిన మనస్పర్థలు భార్య మరియ జ్యోతి (35)దారుణ హత్యకు దారి తీసిన సంఘటన కొమరోలు మండలం సర్వేరెడ్డిపల్లె గ్రామంలో బుధవారం ఉదయం జరిగింది. పోలీసులు, గ్రామస్తులు అందించిన వివరాల మేరకు కొమరోలు మండలం సరివి రెడ్డిపల్లె గ్రామానికి చెందిన పందిటి చిన్నప్ప కుమార్తె మరియు జ్యోతిని గిద్దలూరు మండలానికి చెందిన దావీదుతో గతంలో వివాహం జరిగింది. ఆ దంపతులకు ఒక కుమారుడు ,ఒక కుమార్తె ఉన్నారు. మద్యానికి బానిసైన దావీదు తరచుగా మరియు జ్యోతిని వేధిస్తూ ఉండేవాడు. అతని వేధింపులు మితిమీరడంతో భరించలేక మరియు జ్యోతి తల్లిదండ్రుల వద్దకు సరివి రెడ్డిపల్లి గ్రామానికి చేరింది. కసినేపల్లె వివోఏ గా విధులు నిర్వహిస్తూ వచ్చిన జీతంతో ఇద్దరు పిల్లలను పోషించుకుంటూ ఉండేది. అయితే దావీదు తన భార్య మరియ జ్యోతి ప్రవర్తన పై అనుమానం పెంచుకున్నాడు. ఎలాగైనా తన భార్యను మట్టు పెట్టాలనే దుష్ట సంకల్పంతో దావీదు ఇటీవల కొమరోలు మండలం తాతిరెడ్డి పల్లె గ్రామ సమీపంలో గల మామిడి తోటలో కాపలాదారుడుగా చేరాడు. తన భార్య మరియు జ్యోతిని హత్య చేసేందుకు నిర్ణయించుకొని అవకాశం కోసం ఎదురు చూడ సాగాడు. మంగళవారం రాత్రి మరియ జ్యోతి తల్లి హైదరాబాద్ కు వెళ్లగా, రోజు వలె బుధవారం ఉదయం తండ్రి చిన్నప్ప కొమరోలు లోని గ్రామపంచాయతీ కార్యాలయానికి పారిశుద్ధ్య పనుల కొరకు వెళ్లాడు. ఉదయం 6 గంటలకు సమయంలో మరియు జ్యోతి తన చెల్లెలితో కలిసి బహిర్భూమికై సమీప చెట్ల పొదలవద్దకు వెళ్లగా, మాటు వేసిన దావీదు ముందుగా సిద్ధం చేసుకున్న గొడ్డలితో మరియ జ్యోతి పై దాడి చేసేందుకు ప్రయత్నించాడు. అయితే తన అక్కను చంపే ప్రయత్నం చేస్తున్నాడని పసిఘట్టిన మరియ జ్యోతి చెల్లెలు దావీదును అడ్డుకొని గొడ్డలిని లాగే ప్రయత్నం చేస్తూ తన అక్కను పారిపోవాల్సిందిగా సూచించింది. అయితే తన చెల్లికి అపకారం చేస్తాడని ఆందోళనతో మరియు జ్యోతి దావీదు వద్దకు వచ్చే ప్రయత్నం చేసింది. ఈలోగా దావీదు తన చేతిలో ఉన్న గొడ్డలితో తన మరదలను గాయపరిచాడు. ఆమె చేతులకు స్వల్ప గాయాలయ్యాయి .దీనితో భయాందోళన చెందిన మరియు జ్యోతి పారిపోయేందుకు ప్రయత్నిస్తుండగా, వెంటపడిన దావీదు మరియు జ్యోతి తలపై గొడ్డలితో రెండు మూడు పర్యాయాలు దాడి చేశాడు. దీనితో మరియ జ్యోతి తలకు ,చేతులకు తీవ్ర గాయాలయ్యాయి .ఆ సంఘటనతో కుప్పకూలిపోయిన మరియ జ్యోతి రక్తం మడుగులో పడి అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం అందుకున్న గిద్దలూరు సీఐ రామకోటయ్య రాచర్ల ఎస్సై కోటేశ్వరరావును సంఘటన స్థలానికి పంపించి వివరాలు సేకరించారు. అనంతరం మార్కాపురం డి.ఎస్.పి యు నాగరాజు, గిద్దలూరు సీఐ జే రామకోటయ్య సరివిరెడ్డి పల్లె గ్రామానికి చేరుకుని మరియు జ్యోతి మృతదేహాన్ని, హత్య జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు. అనంతరం మరియు జ్యోతి నివాసం ఉండే ఇంటిని పరిశీలించి హత్యకు దారి తీసిన పరిస్థితులను కుటుంబ సభ్యులు, ఇరుగు పొరుగువారు ,గ్రామస్తులతో అడిగి తెలుసుకున్నారు. మరియ జ్యోతి తండ్రి చిన్నప్ప ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొమరోలు పోలీసులు గిద్దలూరు సిఐ రామకోట ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. దావీదు మద్యానికి బానిస రావటం భార్యాభర్తల మధ్య వచ్చిన మనస్పర్థలే మరియ జ్యోతి హత్యకు దారితీసి ఉంటాయని పోలీసు తెలిపారు.

# అధిక రసాయన ఎరువుల వాడకం అనర్థదాయకం

**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 10**

యూరియా డి.ఎ.పి ఎరువులు కొనుగోలు పై మండలంలోని రైతులకు వ్యవసాయాధికారి విజయభాస్కర్ రెడ్డి పలు సూచనలు చేశారు. ఆధునిక వ్యవసాయంలో రైతులు విరివిగా రసాయని ఎరువులు వాడుతున్నారని అందువలన భూసారం రోజు రోజు కి దెబ్బతింటుందిని ఫలితంగా దిగుబడులు తగ్గడమే కాకుండా మనం తినే ఆహారం , భూమి కలుషితం అవుతున్నాయన్నారు. రసాయన ఎరువులు అవసరానికి మించి అధికంగా వినియోగించుట వలన ప్రభుత్వంపై సబ్సిడీ భారం రోజురోజుకు పెరిగిపోతున్నదన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ జూన్ 08..2026 నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము ఎంతో ప్రతిష్టాత్మకంగా రైతులకు అవసరమైన మేర మాత్రమే శాస్త్రవేత్తల సిఫారసు మేర మాత్రమే ఎరువులు వాడటం కోసం యాప్ తీసుకురావడం జరిగిందన్నారు. ఈ యాప్ ద్వారా మాత్రమే యూరియా , డి.ఎ.పి ఎరువులు ప్రవేట్ డీలర్లు , రైతు సేవా కేంద్రాలలో ఇవ్వబడతాయన్నారు. ఈ యాప్ కు రైతు ఆధార్ నెంబర్ కు లింక్ అయినా పొలాలు అన్ని ఇందులో పొందుపరచబడి ఉంటాయని, ఆ పొలంలో ఏమి పంట వేశాము అనేది గ్రామ వ్యవసాయ సహాయకులును సంప్రదించి, ఆ పంటకు సంబంధించి సిఫారసు మొత్తం ఎరువులు మాత్రమే తీసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు రైతులు ఈ మార్పును గమనించి యూరియా, డి.ఎ.పి ఎరువులు కొనుగోలు చేసేటప్పుడు తప్పనిసరిగా మీరు వేసిన పంటను విధిగా నమోదు చేయించుకోవాలన్నారుఅదేవిధంగా మీ పొలానికి ఆధార్ నంబరు కూడా తప్పనిసరిగా లింక్ చేయించుకోవాలన్నారు.ఎవరివైనా పొలాలు ఆన్లైన్లో లేనియెడల మీరు పంట వేసి ఉన్న ఎడల మండల వ్యవసాయ అధికారి కి సంబంధిత పొలం డాక్యుమెంట్లు తీసుకొని వచ్చిన ఎడల వారి లాగిన్ లో



మీ డేటా పొందుపరచడానికి అవకాశం ఉంటుందన్నారు. మండలంలో కావలసిన మేర ఎరువుల స్టాక్ ఉన్నాయని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. రైతులు ప్రైవేట్ డీలర్స్ వద్దకు వెళ్లినప్పుడు మీరు తీసుకున్న ఎరువులు కు మాత్రమే బయోమెట్రిక్ వేయగలరని తెలిపారు. డీలర్స్ కూడా రైతులను ఎక్కడ ఇబ్బందులకు గురి చేయకుండా వారు తీసుకున్న ఎరువులు మాత్రమే ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు.

# స్నేహ గ్రూపు సభ్యులకు మన డబ్బులు - మన లెక్కలు'పై అవగాహన



**సి ఎస్ పురం, పెన్ పవర్ జూన్ 10**

మండలంలోని పెద్ద రాజుపాలెం విఓ పరిధిలో గల స్నేహ గ్రూపు సభ్యులకు బుధవారం సీసీ ఇర్రి మస్తాన్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రూపు సభ్యులకు 'మన డబ్బులు – మన లెక్కలు' కార్యక్రమంపై అవగాహన కల్పించారు.మొబైల్ ఫోన్ ద్వారా అందుతున్న వాయిస్ మెసేజ్ ద్వారా సభ్యులు తమ గ్రూపుల ఆర్థిక లావాదేవీల వివరాలను సులభంగా తెలుసుకోవచ్చని వివరించారు. గ్రూపు పొదుపులు, రుణాల జమలు, నిల్వలు, చెల్లింపులు, అందుతున్న సేవలు తదితర అంశాలను సభ్యులు క్రమం తప్పకుండా పరిశీలించుకోవాలని సూచించారు. అదేవిధంగా గ్రూపుల నిర్వహణ, ఆర్థిక పారదర్శకత, రుణాల వినియోగం వంటి అంశాలపై సభ్యుల అభిప్రాయాలను తెలుసుకుని పలు సూచనలు చేశారు. గ్రూపు నిధుల నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరించి స్వయం సహాయక సంఘాల అభివృద్ధికి ప్రతి సభ్యురాలు కృషి చేయాలని కోరారు.ఈ సమావేశంలో విఓఏ రాధా, ఈనారి, గ్రూపు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వీధి దీపాలకు మరమ్మతులు



**వలేటివారిపాలెం, పెన్ పవర్ జూన్ 10**

మండలంలోని అంక భూపాలపురంలో గ్రామంలో వీధి దీపాలకు తేదేపా సీనియర్ నాయకులు ప్రగడ శ్రీనివాసులు ఆధ్వర్యంలో మరమ్మతులు చేపట్టారు. గామంలో ప్రధాన రహదారుల వెంట ఉన్న వీధి దీపాలు మరమత్తులకు గురికావడంతో రాత్రి వేళల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మరమ్మతులకు గురైన వీధి లైట్లను సిబ్బంది చే మరమ్మత్తులు చేపట్టారు. పలు చోట్ల కొత్తవి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే తన ద్రుష్టి కి తీసుకొని వస్తే సమస్య ను పరిష్కరించడానికి కృషి చేస్తానని అన్నారు. ఆయన వెంట స్పెషల్ ఆఫీసర్ నరేంద్రదేవ్ , పంచాయతీ కార్యదర్శి సాయి మోహన్ కృష్ణ ఉన్నారు.

# గిద్దలూరు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలి

## గత వైసిపి ప్రభుత్వ పాలనకు నేటి కూటమి ప్రభుత్వ పాలనకు మధ్యగల వ్యత్యాసాలను ప్రచారం చేయాలి.

## కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్.





**కొమరోలు పెన్ పవర్ జూన్ 10.**

గిద్దలూరు నియోజకవర్గంలో గత రెండు సంవత్సరాలుగా గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు వివరించవలసిన బాధ్యత వివిధ హోదాలలో ఉన్న టిడిపి నాయకులు, కార్యకర్తలపై ఉన్నదని కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ తెలిపారు. బుధవారం కొమరోలు లోని మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొమరోలు సహకార సంఘం చైర్పర్సన్ ముత్తుముల సంజీవరెడ్డి నివాస గృహ ప్రాంగణంలో మండల స్థాయి తెలుగుదేశం పార్టీ శ్రేణులు కార్యకర్తల సమావేశం జరిగింది .ఆ సమావేశానికి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ అధ్యక్షత వహించగా, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక రెడ్డి సోదరులు గిద్దలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి తదితరులు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆ సందర్భంగా బోనేని మాట్లాడుతూ, గత రెండు సంవత్సరాలుగా గిద్దలూరు నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంతో అభివృద్ధి పథంలో పయనిస్తున్నదని ,అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తూ వారి కష్టసుఖాలను శాసనసభ్యులు తెలుసుకుంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. సాధారణ వ్యక్తులను కూడా తన కుటుంబ సభ్యులుగా భావిస్తూ వారి సమస్యలు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి శాసనసభ్యులు అశోక్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. 2014 -19 మధ్య కాలంలోనూ, 2024 నుంచి 26 వరకు గిద్దలూరు నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి జరిగిందని, ప్రజలకు పక్కాగృహాలు, బిటి ,సిసి రోడ్లు మంజూరు, గోకులాలు మంజూరు, తాగు, సాగునీరు సౌకర్యాలు, విద్య వైద్య సౌకర్యాలు, తదితర అనేక అభివృద్ధి కార్యక్రమాలు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగాయని ఆయన వివరించారు .గత ప్రభుత్వంలో ఒక్కరి కూడా ఒక రేషన్ కార్డు మంజూరు కాలేదని ,పక్క ఇల్లు మంజూరు కాలేదని, రోడ్లు అధ్వానంగా మారాయని, ఒక్క నిరుద్యోగికీ కూడా ఉద్యోగ అవకాశము కల్పించలేదని నియోజకవర్గంలోని ప్రజలు అనేక కష్టనష్టాలతో తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఆయన పేర్కొన్నారు. గిద్దలూరు నియోజకవర్గం లో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాల కార్యక్రమాలను ప్రజలకు తెలియజేసి వారికి పూర్తి అవగాహన కల్పించవలసిన బాధ్యత ప్రతి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలుపై ఉన్నదని ఆయన పేర్కొన్నారు. అంతేకాక ప్రతిపక్ష నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొట్టాలని, ప్రజలకు వాస్తవాలు తెలియజేస్తూ ఉండాలని ఆయన కోరారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో పాటు గిద్దలూరు నియోజకవర్గంలో అమలు జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై గ్రామాలలో విస్తృత ప్రచారం చేయాలని ఆయన కోరారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థలు ఎన్నికలు ఎంతో కీలకమైనవని ,పార్టీ బలపరిచిన అభ్యర్థుల విజయానికి నేతలు కార్యకర్తలు కృషి చేయాలని ఆయన తెలిపారు. ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం ఈనెల 15 తేదీ నుంచి ప్రారంభం కానున్నదని అందువల్ల బిఎల్ఏలు అప్రమత్తంగా ఉంటూ వారికి అప్పగించిన విధులను సక్రమంగా నిర్వహించాలని కోరారు. ఓటర్ల జాబితా దగ్గర ఉంచుకొని బిఎల్ ఏ లు బోగస్ ఓట్లను, స్థానికంగా లేనివారి ఓట్లను గుర్తించడం, వారిని తొలగించడంతోపాటు అర్హులైన కొత్తవారిని ఓటర్లుగా చేర్పించడం మరణించిన వారి ఓట్లను తొలగించడం, ఓటర్ల జాబితాలో చోటు చేసుకున్న తప్పులను సవరించడం లాంటి కార్యక్రమాలు సకాలంలో చేయాలని ఆయన సూచించారు.

ఆ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ,ముత్తుముల సంజీవరెడ్డి, గోడి ఓబుల్ రెడ్డి, వీరం రెడ్డి శంకర్ రెడ్డి, బిజ్జం రవీంద్రారెడ్డి, మాజీ సర్పంచి వెంకటరామిరెడ్డి, గిద్దలూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు బిజ్జాల తిరుమలరెడ్డి, షేక్ హసీనా, కొమరోలు వార్డు మెంబర్ షేక్ సుభాని,మండల నాయకులు పులకుర్తి వెంకటేశ్వర్లు, ముత్తుముల ఎల్లారెడ్డి తదితరు నేతలు కార్యకర్తలు బిఎల్ఏలు యూనిట్ ఇన్చార్జీలు గ్రామస్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై రేపు వైకాపా భారీ నిరసన ర్యాలీ

## -విజయవంతం చేయాలని వైసీపీ ఇన్చార్జ్ బుర్రా పిలుపు

**కందుకూరు, పెన్ పవర్ జూన్ 10**



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమంలో భాగంగా జూన్ 12న కందుకూరు నియోజకవర్గంలో భారీ ప్రజా నిరసన ర్యాలీ నిర్వహించనున్నట్లు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ శాసనసభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ తెలిపారు. ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. పచ్చి అబద్ధాలు, మోసాలతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను నిరాశపరిచిందని విమర్శించారు. మహిళలకు ఇచ్చిన హామీలు అమలు కాకపోవడంతో వారు తీవ్ర నిరాశకు గురయ్యారని, నిరుద్యోగ భృతి కల్పిస్తామని చెప్పి యువతను మోసం చేశారని పేర్కొన్నారు. విద్యార్థులకు అందాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యా దీవెన, వసతి దీవెన, గోరుముద్ద, విదేశీ విద్య, అమ్మ ఒడి వంటి పథకాలను నిర్వీర్యం చేశారని ఆరోపించారు.అలాగే రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, పెరిగిన పెట్టుబడులకు తగిన ఆదాయం లేక అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కార్మికులు, కూలీలు, చిన్న వ్యాపారులు సహా సమాజంలోని అన్ని వర్గాలు కూటమి పాలనతో అసంతృప్తిగా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ పరిస్థితులను నిరసిస్తూ జూన్ 12వ తేదీ ఉదయం 10 గంటలకు కనిగిరి రోడ్డులోని పాదిరి బంగ్లా (మెర్సీ స్కూల్ (గ్రౌండ్) వద్ద నుంచి భారీ ర్యాలీ ప్రారంభమై ఓవీ రోడ్ మీదుగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగుతుందని తెలిపారు. అనంతరం అక్కడ నిరసన కార్యక్రమం నిర్వహించి ముగించనున్నట్లు వెల్లడించారు. ఈ ర్యాలీలో విద్యార్థులు, యువత, మహిళలు, రైతులు, కార్మికులు, మేధావులు, చిన్న వ్యాపారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బుర్రా మధుసూదన్ యాదవ్ పిలుపునిచ్చారు.

# ప్రధాని నరేంద్రమోదీ చారిత్రాత్మక రికార్డ్

## పూజా కార్యక్రమంలో పాల్గొన్న నరాల శ్రీనివాసుల రెడ్డి


**సి ఎస్ పురం, పెన్ పవర్ జూన్ 10**

భారత ప్రధానిగా అత్యధిక కాలం కొనసాగిన నాయకుడిగా ప్రధాని నరేంద్ర మోదీ చారిత్రాత్మక రికార్డు సృష్టించిన సందర్భంగా రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివియన్ మాధవ్ పిలుపుమేరకు బిజెపి జిల్లా అధ్యక్షులు పి వి కృష్ణారావు ఆదేశాల మేరకు బుధవారం మండల కేంద్రంలోని సి ఎస్ పురం పామూరు రోడ్డు నందు గల అభయ ఆంజనేయస్వామి దేవస్థానంలో బీజేపీ నాయకులతో కలిసి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మరియు కనిగిరి నియోజకవర్గ బిఎల్ఏ 1 నరాల శ్రీనివాసులు రెడ్డి ప్రత్యేక ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వికసిత్ భారత్ లక్ష్య సాధన కోసం కృషి చేస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ 12 సంవత్సరాలు పూర్తి చేసుకొని, భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ కొనసాగిన కాలాన్ని అధిగమించి కొత్త రికార్డు నెలకొల్పారని పేర్కొన్నారు. దేశ ప్రతిష్ఠను ప్రపంచవ్యాప్తంగా మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లడంలో మోదీ నాయకత్వం కీలక పాత్ర పోషిస్తోందని, 2047 నాటికి భారత్ ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దే దిశగా ఆయన అహర్నిశలు శ్రమిస్తున్నారని కొనియాడారు. అనంతరం అభయాంజనేయ స్వామిని దర్శించుకుని ప్రధాని నరేంద్ర మోదీ పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయురారోగ్యాలు, మరింత సేవా అవకాశాలు కలగాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో పనిచేయడం సంతోషంగా ఉందని, కార్యకర్తలకు గర్వకారణమని, దేశాభివృద్ధికి ఆయన అందిస్తున్న సేవలు స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు నరసింహులు, ఇండ్ల వెంకట సత్యం, టి లక్ష్మీనారాయణ బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# దేశ ప్రగతి ప్రజా సంక్షేమం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారథ్యంతోనే సాధ్యం





**కొమరోలు పెన్ పవర్ జూన్ 10**

భారతదేశ ప్రగతి ,ప్రజా సంక్షేమం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలోని ఎన్డీఏ ప్రభుత్వంతోనే సాధ్యమని బిజెపి సీనియర్ నాయకులు జిల్లా నాయకులు పాతకోట బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ కొమరోలు మండల శాఖ సమావేశం బుధవారం కొమరోలు లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జరిగింది .ఆ కార్యక్రమానికి మండల శాఖ అధ్యక్షులు వి వెంకట్రామిరెడ్డి అధ్యక్షత వహించగా ,ముఖ్య అతిథులుగా గిద్దలూరు నియోజకవర్గ జిఎల్ఏఐ డాక్టర్ ఆకుల నాగేష్ ,జిల్లా ఉపాధ్యక్షులు మంచాల బ్రహ్మేశ్వర ప్రసాద్ ,బిజెపి సీనియర్ నాయకులు జిల్లా ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శి పాతకోట బ్రహ్మానంద రెడ్డి తోపాటు కొమరోలు ,రాచర్ల ,గిద్దలూరు మండలాల అధ్యక్షులు కామనూరు వెంకటేశ్వర రెడ్డి, దూదేకుల మహేష్ ,పులి నారాయణ తదితరులు పాల్గొన్నారు .ఆ సందర్భంగా బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోడీ దేశ ప్రధానిగా అధికారం చేపట్టి 12 సంవత్సరాలు పూర్తి అయిందని ,ఈ 12 సంవత్సరాల భారతదేశం ఎంతో అభివృద్ధిని సాధించిందని ,అంతేగాక అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అన్ని వర్గాల ప్రజలకు సౌకర్యాలు సేవలు కల్పిస్తున్న గొప్ప నాయకులు నరేంద్ర మోడీ అని ఆయన కొనియాడారు. దేశ ప్రధానిగా ఇప్పటివరకు పనిచేసిన వారిలో 12 సంవత్సరాల పాటు నిరంతరాయంగా పనిచేసిన వారు ఎవరూ లేరని ,అప్పట్లో మాజీ ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ రికార్డును నరేంద్ర మోడీ తిరగరాసారని ఆయన పేర్కొన్నారు .ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ కార్యదీక్షను పరిపాలన, అంతర్జాతీయ సంబంధాలు, దేశ రక్షణ, ప్రగతి తదితర అంశాలను ప్రజలు గమనిస్తూ నరేంద్ర మోడీ పాలన ను అభినందిస్తున్నారని ఆయన తెలిపారు. నరేంద్ర మోడీ లాంటి గొప్ప నాయకులు భారతదేశానికి లభించడం భారతదేశ ప్రజలు చేసుకున్న అదృష్టంగా ఆయన అభివర్ణించారు. అనంతరం బిజెపి నాయకులు కొమరోలు లోని వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని వెళ్లి నరేంద్ర మోడీ 12 సంవత్సరాల సుపరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి భగవంతుడు నరేంద్ర మోడీకి ఆయురారోగ్యాలు కల్పించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కొమరోలు మండల బిజెపి నాయకులు పిపి రంగయ్య ,కె వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బంగారం లాంటి మనసున్న వ్యక్తి మా బాలయ్య బాబు

## - పిడిసిసి బ్యాంక్ చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య

## - జిల్లా ఎన్ బి కె ఫ్యాన్స్ ఆధ్వర్యంలో ఘనంగా సినీ హీరో నందమూరి బాలకృష్ణ పుట్టిన రోజు వేడుకలు




**కల్చరల్ రిపోర్టర్, పెన్ పవర్ ఒంగోలు జూన్ 10**

సినీ రాజకీయ రంగాలలో తండ్రికి తగ్గ వారసుడిగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ తెలుగు ప్రజల హృదయాలలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకుని ప్రతి ఒక్కరి చేత బంగారం లాంటి మనసున్న వ్యక్తి మా బాలయ్య బాబు అని కీర్తించబడుతున్న లెజెండ్, నటసింహం, హిందూపురం శాసనసభ్యులు ప్రముఖ సినీ హీరో నందమూరి బాలకృష్ణ అని పిడిసిసి బ్యాంక్ చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా ఎన్బికే ఫ్యాన్స్ ఆధ్వర్యంలో బుధవారం ప్రముఖ సినీ నటుడు, పద్మభూషణ్ గ్రహీత నందమూరి బాలకృష్ణ పుట్టిన రోజు వేడుకలు స్థానిక శివం శరణాలయంలో ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా డాక్టర్ కామేపల్లి సీతారామయ్య మాట్లాడుతూ ఒక సినీ హీరోగానే కాకుండా హిందూపురం ఎమ్మెల్యేగా, నందమూరి బసవతారకం క్యాన్సర్ ఇనిస్ట్యూట్ ఛైర్మెన్‌గా అనేక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్న నందమూరి బాలకృష్ణ మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. టిడిపి రాష్ట్ర మైనారిటీ సెల్ నాయకులు, సీనియర్ ఎన్.బి.కె అభిమాని పఠాన్ హనీఫ్ ఖాన్ మాట్లాడుతూ నటరత్న విశ్వవిఖ్యాత నటసార్వభౌమ మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు ప్రకటించిన విధంగానే ఆయన రాజకీయ.. సినీ వారసుడిగా ఎన్టీఆర్ పేరును నిలబెట్టేలా తన సేవా కార్యక్రమాల ద్వారా నందమూరి బాలకృష్ణ ముందుకు సాగుతున్నారని అన్నారు. హిందూపురం శాసనసభ్యులుగా హ్యాట్రిక్ సాధించి హిందూపురం అభివృద్ధి కోసం అహరహం కృషి చేస్తున్న ఎన్బికె సేవలను ఆయన కొనియాడారు. శ్రీమతి నందమూరి బసవ రామ తారకం కేన్సర్ హాస్పిటల్ చైర్మన్ గా ఎంతోమందికి ఉచితంగా క్యాన్సర్ వైద్యాన్ని అందిస్తూ ప్రాణదానం పోస్తున్న నందమూరి బాలకృష్ణ అభిమానుల హృదయాల్లో నే కాకుండా తెలుగు ప్రజల హృదయాల్లో శాశ్వతంగా నిలబడిపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా అభిమానులు ఏర్పాటు చేసిన కేకును పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ సీతారామయ్య కట్ చేసి సీనియర్ అభిమానులకు తినిపించారు. అనంతరం బాలయ్య అభిమానులు తమ సొంత నిధులతో ధారా వారి తోటకు చెందిన అంజమ్మ అనే పేద మహిళ జీవనోపాధి కొరకు తోపుడు బండిని, చీమకుర్తికి చెందిన ఎం. మాచర్ల అనే దివ్యాంగుడుకి ట్రై సైకిల్ ని డాక్టర్ సీతారామయ్య చేతుల మీదగా అందజేశారు. ఒంగోలు పట్టణంలోని 500 మంది అనాథలు.. యాచకులు పేదలకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో శివం ఫౌండేషన్ ఫౌండర్ గొల్లపూడి శ్రీహరి, ఎన్.బి.కె ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షులు రావి శ్రీనివాసరావు, ఒంగోలు నగర ఎన్.బి.కె ఫాన్స్ అధ్యక్షులు కాట్రగడ్డ వంశీ, అభిమానులు సిహెచ్ సత్య నారాయణ, మనోజ్, సాయి, కళ్యాణ్, శ్రీను, చావలి గోపి, రాజా, జస్వంత్, శ్రీహరి,తదితరులు పాల్గొన్నారు.




# కరేడు ధర్మారెడ్డి సంఘం గిరిజనకాలనీలో ఇంటింటి సర్వే ఆపాలి

## - గ్రామ సభ నిర్వహించాలి



**కందుకూరు పెన్ పవర్, జూన్ 10**

గిరిజనుల ఇండ్లను ఖాళీ చేయించేందుకు ముందస్తు సమాచారం లేకుండా కరేడు ధర్మారెడ్డి సంఘంలో సచివాలయ ఉద్యోగులు, ఇండోసోల్ కంపెనీ వారు సంయుక్తంగా చేస్తున్న ఇంటింటి సర్వేని తక్షణమే ఆపివేయాలని, గ్రామసభ నిర్వహించి గిరిజనలందరి అభిప్రాయాలు తీసుకొని, గిరిజనులందరికి ఆమోద యోగ్యమైన నిర్ణయాన్ని చేయాలని కందుకూరు సబ్ కలెక్టర్ ఆఫీస్ లో డిఏఓ కి ఆ కాలనీ గిరిజనులు వినతి పత్రం సమర్పించారు. ముందుగా సబ్ కలెక్టర్ ఆఫీస్ వద్ద కాలనీలో అధికారులు చేస్తున్న సర్వే ఆపాలని, ఇండో సోల్ కి తొత్తులుగా ఉన్న దళారులను అరికట్టాలని, గ్రామసభ నిర్వహించాలని నినాదాలు చేశారు. ఈ ఆందోళన ఉద్దేశించి సిఐటియు జిల్లా నాయకులు జీవీబీ కుమార్, యానాది సంఘాల మహాకూటమి అధ్యక్షులు కత్తి బాలకోటయ్య మాట్లాడారు. వారు మాట్లాడుతూ గతంలో కరేడులో ప్రభుత్వం చేపట్టిన బలవంతపు భూసేకరణకు వ్యతిరేకంగా కరేడు ప్రజలు, గిరిజనులు ఐక్యంగా నిలబడి కాలనీల నుండి ఇండ్లను ఖాళీ చేయకుండా ఉద్యమం చేసి ఆపుకున్నామని తెలిపారు. సంవత్సరం తర్వాత అత్యంత గోప్యంగా, ఎవరికి ముందస్తు సమాచారం లేకుండా, నోటీసులు ఇవ్వకుండా కొంతమంది దళారులను కాలనీలో పెట్టుకొని, ఇండస్సోల్ కంపెనీ వారితో కుమ్మక్కయి హడావిడిగా నిన్న ప్రజలు అభ్యంతరం పెడుతున్న ఇంటింటికి సర్వే చేయాలని, మమ్మల్ని సబ్ కలెక్టర్ పంపాడని సాకుగా చెప్పి సచివాలయ ఉద్యోగులు సర్వే చేయడానికి ప్రయత్నించారని, గిరిజనులంతా ఐక్యంగా సర్వేను అడ్డుకున్నామని తెలిపారు. సబ్ కలెక్టర్ వచ్చి, గ్రామసభ పెట్టి, గ్రామస్థులతో చర్చించాలని కోరారు. అలా కానట్లయితే సచివాలయ సిబ్బందిని మా గ్రామంలోకి అడుగుపెట్టనీయమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గిరిజనులకు అండగా సిఐటియుఉంటుందని జిల్లా నాయకులు జివిబి కుమార్ తెలిపారు. అర్జీ యిచ్చిన అనంతరం సబ్ కలెక్టర్ హిమ వంశీ తొ ఫోన్ లో చర్చించారు. సచివాలయ ఉద్యోగులను మేము పంపలేదని, ధర్మారెడ్డి సంఘం గిరిజనులతో సోమవారం మాట్లాడతామని, సమస్యను పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు . కందుకూరు సబ్ కలెక్టర్ ఆఫీస్ వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో సిఐటియు ఉలవపాడు మండల నాయకులు ఎస్. డి. గౌస్ బాషా, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పొట్లూరి రవి,యానాది సంఘాల మహాకూటమి ప్రకాశం జిల్లా కోశాధికారి కత్తి బాలకోటయ్య తోపాటు యానాదుల చైతన్య వేదిక అధ్యక్షుడు పి.రవి టిడిపి నాయకులు కత్తి కొండయ్య,ప్రధాన కార్యదర్శి కత్తి రామయ్య కమిటీ సభ్యులు పొట్లూరు నటరాజు, గౌరవ సలహాదారులు తలపాల పెంచలరావు, పొట్లూరి లక్ష్మయ్య పొట్లూరి ప్రసాదు,గ్రామకమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# శతకోడు శివారులో గుర్తుతెలియని మృతదేహం



**పుల్లల చెరువు పెన్ పవర్ జూన్ 10**

పుల్లలచెరువు మండలంలోని శతకోడు గ్రామ శివారులో బుధవారం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమవడం కలకలం రేపింది. గ్రామంలోని శివాలయం సమీపంలోని కొండ ప్రాంతంలో ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు పశువుల కాపరులు గుర్తించి గ్రామస్తులకు సమాచారం అందించారు.మృతుడు రియల్ ఎస్టేట్ వ్యాపారిగా భావిస్తున్నట్లు గ్రామస్తులు చెబుతున్నారు. ఘటన స్థలంలో పార్టీ జరిగిన ఆనవాళ్లు కనిపించడంతో పాటు అక్కడ పెనుగులాట జరిగినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని ఆధారాలు సేకరిస్తూ దర్యాప్తు చేపట్టారు. మృతుడి వివరాలు, మరణానికి గల కారణాలపై పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

# ఘనంగా బాలయ్య జన్మదిన వేడుకలు





**కందుకూరు పెన్ పవర్, జూన్ 10**

హిందూపురం శాసనసభ్యులు, హీరో నందమూరి బాలకృష్ణ 66వ పుట్టినరోజు వేడుకలను కందుకూరులో బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం, స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహం వద్ద వేడుకలు నిర్వహించగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు రెండు చోట్ల కేక్ కట్ చేసి నేతలకు తినిపించారు. బాలకృష్ణ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. సినీ రాజకీయ రంగాల్లో బాలయ్య అఖండ విజయాలు అందుకుంటున్నారని ఎమ్మెల్యే నాగేశ్వరరావు పేర్కొన్నారు. మాస్ హీరోగా కోట్లాదిమంది అభిమానులను సొంతం చేసుకున్న బాలయ్య బాబు మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకురాలు మట్టెం శ్రావణి రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు పూరిమిట్ల గురునాథం, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధుబాబు, బాలకృష్ణ అభిమానులు కాకుమాని మాల్యాద్రి, చల్లా మనోజ్, తోకల వీరేష్, తోకల నరసింహం, వడ్డేవల్లి మురళి, బెజవాడ ప్రసాద్, మరియు క్లస్టర్ యూనిట్ ఇన్చార్జిలు గ్రామ పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, బాలకృష్ణ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

పెన్ పవర్ గురువారం 11 జూన్ 2026

# కౌంటీ క్రికెట్‌లోకి భారత యువ సంచలనం

ఇంగ్లీష్ కౌంటీ జట్టు వార్విక్‌షైర్‌తో ఒప్పందం కుదుర్చుకున్న మానవ్ సుతార్

ఇటీవల అఫ్గానిస్థాన్‌పై టెస్టు అరంగేట్రంలోనే అద్భుతంగా రాణించిన యువ స్పిన్నర్

రెండు కౌంటీ ఛాంపియన్‌షిప్ మ్యాచ్‌లకు అందుబాటులో ఉండనున్న సుతార్

సుతార్ రాకతో తమ బౌలింగ్ విభాగానికి కొత్త బలం చేకూరుతుందని వార్విక్‌షైర్ ఆశాభావం

ఇంగ్లండ్ పిచ్‌లపై అనుభవం సంపాదించేందుకు ఇదో మంచి అవకాశమని సుతార్ వెల్లడి




**హైదరాబాద్ పెన్ పవర్:** భారత క్రికెట్ యువ సంచలనం, లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ మానవ్ సుతార్ కౌంటీ క్రికెట్‌లో అడుగుపెట్టబోతున్నాడు. ఇటీవల అఫ్ఘానిస్థాన్‌తో జరిగిన టెస్టులో అరంగేట్రం చేసి అద్భుత ప్రదర్శన కనబరిచిన ఈ 23 ఏళ్ల ఆటగాడు, వార్విక్‌షైర్ కౌంటీ క్లబ్‌తో స్వల్పకాలిక ఒప్పందం కుదుర్చుకున్నాడు. రోథెసే కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా జరగనున్న రెండు మ్యాచ్‌లకు అతను అందుబాటులో ఉండనున్నాడు.అఫ్గానిస్థాన్‌తో జరిగిన టెస్టు మ్యాచ్‌లో సుతార్ అద్భుత ప్రతిభ చాటాడు. తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 33 పరుగులిచ్చి 6 వికెట్లు పడగొట్టి, జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ అద్భుత ప్రదర్శనకు గాను అతడు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డును అందుకున్నాడు. ఈ మ్యాచ్‌లో భారత జట్టు 300 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించింది.తాజా ఒప్పందం ప్రకారం, యార్క్‌షైర్ (జూన్ 12–15), సోమర్‌సెట్‌తో (జూన్ 19–22) జట్లతో జరగబోయే మ్యాచ్‌లలో సుతార్ వార్విక్‌షైర్ తరపున బరిలోకి దిగనున్నాడు. “మానవ్ సుతార్‌తో ఒప్పందం కుదుర్చుకోవడం ఆనందంగా ఉంది. అతని రాక మా బౌలింగ్ విభాగానికి కొత్త బలాన్ని చేకూరుస్తుంది” అని వార్విక్‌షైర్ క్లబ్ ఒక ప్రకటనలో వెల్లడించింది. ఈ అవకాశంపై సుతార్ స్పందిస్తూ, వార్విక్‌షైర్ వంటి ప్రతిష్టాత్మక జట్టులో చేరడం ఎంతో ఉత్సాహాన్నిస్తోందని పేర్కొన్నాడు.రాజస్థాన్‌కు చెందిన సుతార్, తన ఫస్ట్–క్లాస్ కెరీర్‌లో ఇప్పటివరకు 29 మ్యాచ్‌ల్లో

129 వికెట్లు పడగొట్టాడు. లోయర్ ఆర్డర్‌లో బ్యాటింగ్‌లోనూ సత్తా చాటే ఈ ఆటగాడు 950కి పైగా పరుగులు సాధించాడు. ఇంగ్లండ్ పిచ్‌లపై లభించిన ఈ అవకాశం, అతని భవిష్యత్ అంతర్జాతీయ కెరీర్‌కు ఎంతగానో దోహదపడుతుందని క్రీడా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# రూట్‌కు షాక్.. టెస్టుల్లో నెంబర్-1 బ్యాటర్ గా గిల్.. స్థానాన్ని నిలబెట్టుకున్న బుమ్రా




**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ తాజాగా రిలీజ్ చేసిన వీక్లీ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో పెద్ద ఊహించని మార్పులు జరిగాయి. లార్డ్స్ వేదికగా న్యూజిలాండ్‌తో జరిగిన ఫస్ట్ టెస్టులో ఇంగ్లాండ్ 115 రన్స్ తేడాతో కిర్రాక్ విక్టరీ సాధించింది. ఆ జట్టు స్టార్ ప్లేయర్ జో రూట్‌కు మాత్రం గట్టి షాక్ తగిలింది. ఈ మ్యాచులో రూట్ ఘోరంగా ఫెయిల్ అవ్వడంతో తన నెంబర్ 1 టెస్ట్ బ్యాటర్ స్థానాన్ని కోల్పోయాడు. ఏకంగా రెండు స్థానాలు దిగజారి మూడో ప్లేస్‌కు పడిపోయాడు.

**రూట్ అవుట్.. హ్యారీ బ్రూక్ ఈజ్ ద న్యూ కింగ్:**

జో రూట్ ఫెయిల్ అవ్వడంతో అతని టీమ్‌మేట్, ఇంగ్లాండ్ వైస్ కెప్టెన్ హ్యారీ బ్రూక్ (ఖుతీతీఎ దీతీశీశీని) అదరగొట్టి ఐసీసీ టెస్ట్ బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో వరల్డ్ నెంబర్ 1 ప్లేస్‌ను కైవసం చేసుకున్నాడు. లార్డ్స్ టెస్ట్ ఫస్ట్ ఇన్నింగ్స్‌లో ఇంగ్లాండ్ టీమ్ మొత్తం 140 రన్స్‌కే ఆలౌట్ అయినా.. బ్రూక్ ఒక్కడే ఒంటరి పోరాటం చేసి 56 రన్స్ కొట్టాడు. మరోవైపు ఆస్ట్రేలియా రన్ మెషిన్ ట్రావిస్ హెడ్ మూడో స్థానం నుంచి రెండో స్థానానికి ఎగబాకాడు.

**ఆఫ్ఘన్‌పై సెంచరీ.. నెంబర్ 1గా శుభ్‌మన్ గిల్:**

ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన వన్–ఆఫ్ టెస్ట్ మ్యాచ్‌లో టీమిండియా ఇన్నింగ్స్, 300 రన్స్ తేడాతో మైండ్ బ్లాక్ విక్టరీ సాధించింది. ఈ మ్యాచ్‌లో సెంచరీతో చెలరేగిన శుభ్‌మన్ గిల్ (హ్రుబఎఝఅ +అశ్రీశ్రీ) ర్యాంకింగ్స్‌లో రెండు స్థానాలు ఎగబాకి 8వ ప్లేస్‌కు చేరుకున్నాడు. దీంతో ప్రస్తుతం టెస్ట్ ఫార్మాట్‌లో అత్యధిక ర్యాంకింగ్ ఉన్న నెంబర్ 1 ఇండియన్ బ్యాటర్‌గా గిల్ నిలిచాడు. ఇప్పటి వరకు టాప్‌లో ఉన్న యశస్వి జైస్వాల్ ఒక స్థానం దిగజారి 9వ ర్యాంక్‌కు పడిపోయాడు.

**బౌలింగ్‌లో బుమ్రా బాస్.. ఆల్‌రౌండర్లలో జడేజానే తోపు:**

జస్ప్రీత్ బుమ్రా: ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన టెస్ట్ మ్యాచ్‌కు రెస్ట్ తీసుకున్నా సరే.. కింగ్ జస్ప్రీత్ బుమ్రా తన వరల్డ్ నెంబర్ 1 టెస్ట్ బౌలర్ స్పాట్‌ను పక్కాగా కాపాడుకున్నాడు. ఆస్ట్రేలియా లెజెండ్స్ పాట్ కమిన్స్, మిచెల్ స్టార్క్ కంటే బుమ్రానే టాప్‌లో దూసుకుపోతున్నాడు. ఇక మ్యాట్ హెన్రీ: న్యూజిలాండ్ పేసర్ మ్యాట్ హెన్రీ లార్డ్స్ టెస్ట్ తర్వాత 4వ స్థానం నుంచి నేరుగా 7వ స్థానానికి పడిపోయాడు. దీనివల్ల స్కాట్ బోలాండ్, మార్కో జాన్సెన్, నోమన్ అలీలు ఒక్కో స్థానం పైకి లేచారు. ఇంగ్లాండ్ పేసర్ గస్ అట్కిన్సన్ ఏకంగా 7 స్థానాలు ఎగబాకి 10వ ప్లేస్‌తో టాప్–10 లోకి ఎంట్రీ ఇచ్చాడు. ఆల్‌రౌండర్స్: ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లో ఎలాంటి మార్పులు జరగలేదు.. ఆఫ్ఘన్ మ్యాచ్ ఆడకపోయినా రవీంద్ర జడేజానే వరల్డ్ నెంబర్ 1 టెస్ట్ ఆల్‌రౌండర్‌గా తన బాస్‌గిరిని కంటిన్యూ చేస్తున్నాడు.

# మరో రెండు రోజుల్లో ఫిఫా వరల్డ్ కప్ సందడి.. భారత్‌లో ఎక్కడ చూడొచ్చంటే?

**హైదరాబాద్ పెన్ పవర్:** ఫుట్‌బాల్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న అతిపెద్ద క్రీడా పండుగ, ఫిఫా ప్రపంచకప్ 2026కు రంగం సిద్ధమైంది. భారత కాలమానం ప్రకారం జూన్ 12 నుంచి ఈ మెగా టోర్నమెంట్ ప్రారంభం కానుంది. ఈసారి చరిత్రలో తొలిసారిగా 48 జట్లు టైటిల్ కోసం పోటీ పడుతుండటం విశేషం. అమెరికా, మెక్సికో, కెనడా దేశాలు సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్న ఈ ప్రపంచకప్‌లో మొత్తం 104 మ్యాచ్‌లు జరగనున్నాయి.

**కొత్త ఫార్మాట్‌తో మరింత ఆసక్తి**

ఈసారి టోర్నమెంట్ ఫార్మాట్‌లో కీలక మార్పులు చేశారు. గతంలో ఉన్న 8 గ్రూపుల స్థానంలో ఇప్పుడు 12 గ్రూపులను ప్రవేశపెట్టారు. ప్రతి గ్రూపులో నాలుగు జట్లు ఉంటాయి. గ్రూపులోని ప్రతీ జట్టు నుంచి మొదటి రెండు స్థానాల్లో నిలిచిన జట్లతో పాటు, మూడో స్థానంలో నిలిచిన ఉత్తమ 8 జట్లు నాకౌట్ దశకు అర్హత సాధిస్తాయి. దీంతో సంప్రదాయ 'రౌండ్ ఆఫ్ 16'కు ముందు కొత్తగా 'రౌండ్ ఆఫ్ 32' దశను కూడా చూడబోతున్నాం. ఈ మార్పుల వల్ల టోర్నమెంట్ మరింత ఆసక్తికరంగా మారింది.

**భారత అభిమానుల కోసం ప్రసార వివరాలు**

ఈ మెగా టోర్నమెంట్‌లో భారత్ పాల్గొననప్పటికీ, దేశవ్యాప్తంగా ఫుట్‌బాల్ అభిమానుల్లో తీవ్రమైన ఆసక్తి నెలకొంది. తమ అభిమాన ఫుట్‌బాల్ స్టార్లు ప్రపంచ వేదికపై తలపడటాన్ని చూసేందుకు ఉత్సాహంగా ఉన్నారు. అయితే, టోర్నమెంట్ ప్రసారాలపై ఇప్పటివరకు నెలకొన్న సందిగ్ధతకు తెరపడింది. భారత ప్రేక్షకులు కూడా మ్యాచ్‌లను ప్రత్యక్షంగా వీక్షించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి.

**టీవీలో ఎక్కడ చూడాలి?**

భారతదేశంలో ఫిఫా ప్రపంచకప్ 2026 మ్యాచ్‌లను కొత్తగా ప్రారంభించిన 'యునైట్8 స్పోర్ట్స్' నెట్‌వర్క్‌లో ప్రత్యక్ష ప్రసారం చేయనున్నారు. మొత్తం నాలుగు ఛానెళ్లలో మ్యాచ్‌లు




అందుబాటులో ఉంటాయి. హిందీ కామెంటరీ కోసం 'యునైట్8 స్పోర్ట్స్ 1', 'యునైట్8 స్పోర్ట్స్ 1 హెచ్‌డీ' ఛానెళ్లను చూడవచ్చు. అదేవిధంగా ఇంగ్లీష్ కామెంటరీ కోసం 'యునైట్8 స్పోర్ట్స్ 2', 'యునైట్8 స్పోర్ట్స్ 2 హెచ్‌డీ' ఛానెళ్లు కేటాయించారు.

**లైవ్ స్ట్రీమింగ్ ఎక్కడ?**

ఇక డిజిటల్ వీక్షకుల కోసం, మ్యాచ్‌ల లైవ్ స్ట్రీమింగ్‌ను 'జీ5' (వవ5) యాప్‌లో అందిస్తున్నారు. ఫుట్‌బాల్ అభిమానులు తమ మొబైల్, ల్యాప్‌టాప్ లేదా స్మార్ట్ టీవీలలో జీ5 యాప్ ద్వారా మ్యాచ్‌లను ప్రత్యక్షంగా వీక్షించవచ్చు.

# సెల్ఫీ కల్చర్‌పై మహేష్ బాబు రియాక్షన్.. వైరల్ అవుతున్న కామెంట్స్

సూపర్ స్టార్ మహేష్ బాబు సాధారణంగా వివాదాలకు, సంచలన వ్యాఖ్యలకు దూరంగా ఉండే వ్యక్తి. తెరపై ఎనర్జీతో మెప్పించే ఆయన, వ్యక్తిగత జీవితంలో మాత్రం చాలా రిజర్వ్‌గా ఉంటారనే విషయం అభిమానులకు తెలిసిందే. సినిమా షూటింగ్స్, ప్రమోషన్లు తప్పితే మిగతా సమయాన్ని కుటుంబ సభ్యులతో గడపడానికి ఇష్టపడే మహేష్, సోషల్ గ్యాదరింగ్స్ లేదా పార్టీ కల్చర్‌కు కూడా ఎక్కువగా దూరంగానే ఉంటారు. అయితే తాజాగా సెల్ఫీ కల్చర్‌పై ఆయన చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. ప్రస్తుత కాలంలో సెలబ్రిటీలకు ఎదురవుతున్న ప్రైవసీ సమస్యల గురించి మహేష్ బాబు తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. అప్పట్లో ఫోన్లలో కెమెరాలు ఉండేవి కాదు. చాలా ప్రశాంతంగా ఉండేది. ఇప్పుడు ఎయిర్‌పోర్ట్‌లో దిగితే ఒక్కొక్కరు సెల్ఫీలు అడుగుతుంటారు. అది తప్పు అని నేను చెప్పడం లేదు. అభిమానుల ప్రేమ, ఉత్సాహం అలాంటిదే. కానీ ఒక స్థాయి దాటితే అది వ్యక్తిగత గోప్యతలోకి వస్తుంది. ప్రతిరోజూ అదే పరిస్థితి ఎదురైతే కొంచెం ఇబ్బందిగా అనిపిస్తుందంటూ ఆయన చెప్పిన మాటలు వైరల్ అవుతున్నాయి. అభిమానుల పట్ల తనకు ఎలాంటి అభ్యంతరం లేదని స్పష్టం చేస్తూనే, సెలబ్రిటీల పర్సనల్ లైఫ్ ను గౌరవించాల్సిన అవసరం ఉందనే సందేశాన్ని మహేష్ సున్నితంగా తెలియజేసినట్లు సినీ వర్గాలు భావిస్తున్నాయి. సోషల్ మీడియా, స్మార్ట్‌ఫోన్ల విస్తరణతో సెలబ్రిటీ– ఫ్యాన్ సంబంధాలు గతంతో పోలిస్తే పూర్తిగా మారిపోయాయి. ఒకప్పుడు స్టార్ హీరోలను ప్రత్యక్షంగా చూడటమే అభిమానులకు గొప్ప అనుభూతి అయితే, ఇప్పుడు సెల్ఫీ లేదా వీడియో లేకపోతే ఆ క్షణం అసంపూర్ణంగా భావించే పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా ఎయిర్‌పోర్టులు, రెస్టారెంట్లు, హాలిడే స్పాట్లు వంటి ప్రైవేట్ సందర్భాల్లో కూడా సెలబ్రిటీలు కెమెరాల మధ్యనే ఉండాల్సి వస్తోంది. మహేష్ బాబు చేసిన వ్యాఖ్యలు ఈ మారుతున్న కల్చర్‌పై మరోసారి చర్చకు తెరలేపాయి. అభిమానుల ప్రేమ ఎంత ముఖ్యమో, అదే సమయంలో వ్యక్తిగత స్వేచ్ఛ కూడా అంతే ముఖ్యమనే అభిప్రాయానికి ఆయన మాటలు బలం చేకూర్చాయి. ఇక సినిమాల విషయానికి వస్తే, మహేష్ బాబు ప్రస్తుతం దర్శక ధీరుడు రా. రా. రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న భారీ పాన్ వరల్డ్ ప్రాజెక్ట్‌లో నటిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి రేకెత్తిస్తున్న ఈ సినిమా కోసం ఆయన ప్రత్యేకమైన మేకోవర్‌తో సిద్ధమయ్యారు. అడ్వెంచర్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమాను 2027 ఏప్రిల్ 7న రిలీజ్ చేయాలనే టార్గెట్ తో మేకర్స్ ముందుకు సాగుతున్నట్లు సమాచారం. ఒకవైపు కెరీర్‌లోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన సినిమాలో నటిస్తూనే, మరోవైపు సెలబ్రిటీ జీవితంలో ఉండే సవాళ్ల గురించి మహేష్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు అభిమానుల మధ్య హాట్ టాపిక్‌గా మారాయి. అభిమానుల ప్రేమను గౌరవిస్తూ, తన వ్యక్తిగత ప్రైవసీపై కూడా స్పష్టమైన అభిప్రాయం వ్యక్తం చేసిన మహేష్ బాబు మాటలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విస్తృతంగా చర్చించబడుతున్నాయి.







Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2230, editorpenpower@gmail.com